18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శనివారం | 08 మార్చి 2025 | పేజీలు 14

# రాక్రీట్ సంస్థ అవినీతిని తేల్చండి

**అసెంబ్లీలో ఎమ్మెల్యే పరిటాల సునీత**

**50వేల ఇళ్ల నిర్మాణం అంటూ పేదల కలల్ని చిదిమేశారు**

**తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పై విజిలెన్స్ ఎంక్వైరీ త్వరితగతిన పూర్తి చేయండి**

**అసెంబ్లీ వేదికగా గృహ నిర్మాణశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లిన సునీత**



అనంతపురం మేజర్ న్యూస్

రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డికి సంబంధించిన రాక్రీట్ సంస్థ పేదల ఇళ్ల నిర్మాణంలో చేసిన అవినీతిపై విచారణ త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే పరిటాల సునీత అసెంబ్లీలో ప్రస్తావించారు. శుక్రవారం జరిగిన సమావేశాల్లో ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో పేదల ఇళ్ల నిర్మాణం పేరుతో జరిగిన అవినీతి గురించి మాట్లాడారు. నేను తోపును అని చెప్పుకొనే రాప్తాడు మాజీ ఎమ్మెల్యే రాక్రీట్ సంస్థ పేరుతో

మిగతా 2లో

## విత్తన ధ్రువీకరణలో వెలుగులోకి భారీ మోసాలు

# ఆచార్య.. అంతా మిథ్య!!




- తప్పులు లెక్కాచారాలు రిజిస్ట్రేషన్‌లతో రైతులకు టోకరా
- నిజాయితీని తప్పించి పాగా వేసిన వక్రమార్కుడు
- సమాచార చట్టానికి నిలువునా తూట్లు
- అలంకారప్రాయంగా ఆ శాఖ కార్యాలయం

**కులం కులం కులం.. ఆకులాన్ని అడ్డంగా వాడేసి అమ్మ దయ అంటూ అడ్డంగా దోచేశారు. ప్రభుత్వ సొమ్ము రూ.కోట్ల రూపాయలు. ఎవరికి అనుమానం రాని, జర్నలిజం అన్వేషణ నాడికే అంతుపట్టని విధంగా రూ.కోట్ల భారీ మోసం ఒకటి వెలుగులోకి వస్తోంది. కని విని ఎరగని రీతిలో ఇసుమంతైన అనుమానం రాని ఆ శాఖ పేరు చెబితే ఎవరైనా సరే ఇంత ఉందా, అంత జరిగిందా? సమాచార చట్టానికే నిలువునా తూట్లు పొడిచారా అన్న సందేహాలు ఎన్నో కలగక మానదు. అసలు ఏంది ఆ శాఖ, ఆ మొత్తం అవినీతికి సూత్ర పాత్రధారులు ఎవరు, అసలు ఎన్ని కోట్లలో అవినీతి జరిగింది. ఆ అవినీతి మొత్తాలపై అనుమానం ఉన్న ఆ సీనియర్ అక్కడ పాగా వేసేందుకు ఎవరి పేరును వాడుకున్నాడు, ఆ అవినీతిలో అ మంత్రి, డైరెక్టర్ ల ప్రమేయం ఏ స్థాయిలో ఉంది. అసలు ఏంది ఈ కథంతా అన్న వివరాలను అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా అందిన సమాచారం మేరకు ఆ వివరాలను ఒక్కసారి పరిశీలిస్తే...**

అనంతపురం, మేజర్ న్యూస్ నెట్వర్క్:

### అంతా మిథ్య!!

ఆ కార్యాలయంలో అక్కడి కొందరు అధికారులు సిబ్బంది వచ్చామా తిన్నామా వెళ్ళామా అన్నట్లుగా అక్రమ సంపాదనే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారని తెలిసింది. అన్నదాతకు అండగా ఉండాలనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యాన్ని నీరు కారుస్తూ నేరుగా రైతులకు అందాల్సిన ఆ ఫలాలను మూల విత్తనాలను ఆర్గనైజింగ్ కంపెనీలకు అందిస్తూ ప్యాకేజ్ యూనిట్ల పేరుతో జరుగుతున్న మోసం ఇది. అది కూడా కొందరు అమాయకపు రైతులకు సంబంధించిన ఆధార్ తీసుకొని వారి పేరుతో వారికే తెలియకుండా జరుగుతున్న మోసం ఇది. ఎవరైనా రైతులకు, ప్రముఖులకు అనుమానం వచ్చి ఆ కార్యాలయంలోని సమాచారాన్ని తెలుసుకుందామని సమాచార హక్కు చట్టం

మిగతా 3లో



## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,
- ఏకలవ్య జయంతిని అధికారికంగా నిర్వహించేలా కృషి చేస్తా
- అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

అనంతపురము మేజర్ న్యూస్: ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పౌర హక్కుల పరిరక్షణ / అత్యాచారం నిరోధక చట్టం జిల్లా స్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా

మిగతా 2లో

# ఆసామికి అప్పగింత..



## మాజీ ఉపసర్పంచ్‌కు రెవెన్యూ అధికారులు దాసోహం... | నారాయణపురంలో దొంగ పట్టాలు గుర్తించి భూస్వాహా

ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ ముసుగు తొడుగుతూ... ఫలానా ప్రజా ప్రతినిధి మావాడే అంటూ నారాయణపురంలో భూ దందా కొనసాగిస్తున్న ఇతని వ్యవహారం పూర్తి వివరాలు ఆధారాలతో పాఠకుల ముందు తీసుకొస్తాం.

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి

సగటు పేదవాడు జానెడు భూమి కోసం కాళ్లు అరిగేలా కార్యాలయాలు చుట్టూ తిరిగినా కనికరించని రెవెన్యూ అధికారులు.. అదే పెద్దలకు మాత్రం కర్తవ్యానికి మించి మరీ ఆ మాటకొస్తే హద్దులు మీరి భూ పందేరం చేస్తున్నారు. అనంతపురం నగరానికి కూతవేటు దూరంలో ఉన్న నారాయణపురం పంచాయతీ మాజి ఉప సర్పంచ్‌గా పనిచేసిన ఓ నాయకుడు రూ.కోట్లకు పడగెత్తిన ఆసామి. అలాంటి ఆయనకు రెవెన్యూ అధికారులు నారాయణపురం పంచాయతీలో పది సెంట్ల భూమిని అప్పనంగా అప్పగించారు. ఇది మాత్రమే కాదు నారాయణపురం ఇందిరమ్మ కాలనీలో గతంలో దళితులకు చెందిన భూములకు దొంగ పట్టాలు పుట్టించి, విక్రయించిన ఘనుడు. ఇతనిపై గతంలోనే పలువురు దళితులు ఆర్ అండ్ బి అతిథి గృహంలో పిల్లాపాపలతో సహా వచ్చి పత్రికా సమావేశం లో కన్నీటి పర్యంతమయ్యారు. అయినా రెవెన్యూ అధికారుల్లో ఎలాంటి చలనం లేదు. ఈయన భూ దందా విషయమై గతంలో అనేక కథనాలు వచ్చినా రెవెన్యూ అధికారులు స్పందించలేదు. తాజాగా నారాయణపురంలో కోర్టులో పెండింగ్ లో ఉన్న భూమిలో కోర్టు ఉల్లంఘనలకు పాల్పడుతూ.. అక్రమ కట్టడాలు కొనసాగిస్తున్నాడు.



## వైభవంగా గవి మఠం పీఠాధిపతుల.. అడ్డ పల్లకి మహోత్సవం

ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణములోని ప్రసిద్ధ శైవ క్షేత్రం శ్రీ గవి మఠ స్థిత చంద్రమౌళీశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో ముఖ్యఘట్టమైన అడ్డపల్లకి మహోత్సవం శుక్రవారం ఉదయం వైభవంగా నిర్వహించారు. మండలంలోని బూదగవి గ్రామంలో ఉన్న మూలమఠం నుంచి ఉరవకొండ లోని వెలిగొండ ప్రధాన రహదారి వద్ద ఉన్న విడిది మంటపానికి పీఠాధిపతులను గవి మఠం సిబ్బంది తీసుకొచ్చారు. అడ్డ పల్లకి మహోత్సవానికి ఒకరోజు ముందు బూదగవి మూలమఠంలో పీఠాధిపతులు బస చేయడం ఆనవాయితీ. ఉదయాన్నే విడిది మంటపానికి చేరుకున్న పీఠాధిపతులను గవి మఠం సహాయ కమిషనర్ రాణి, అర్చకులు విరూపాక్షయ్య సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మఠం ఉత్తరాధికారి డాక్టర్ శ్రీ కరి బసవ రాజేంద్ర స్వాములు, ఆదోని చౌకి మఠం పీఠాధిపతులు కళ్యాణ స్వామి, మఠం ఏజెంట్

మిగతా 3లో

## ఉపాధి పనులు పరిశీలించిన డ్వామా పీడీ సలీమ్ బాషా



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల పరిధిలోని పెరవలి గ్రామంలో చేపట్టిన ఉపాధి హామీ పనులను డ్వామా పీడీ సలీమ్ బాషా శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు.అందులో భాగంగా కూలీలు చేస్తున్న ఫారం పాండ్ పనులను పరిశీలించి కూలీల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలు ఉదయాన్నే పనులకు వచ్చి నిర్దేశించిన పనిని పూర్తి చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఫారం పాండ్ల పనులను మాత్రమే చేయాలన్నారు. ఎందుకంటే ఇప్పుడు ఫారం పాండ్ల పనులు చేయడం వల్ల వర్షాలు కురిసినప్పుడు నీరు నిల్వ ఉండటంతో పాటు భూమిలోకి నీరు ఇంకే అవకాశం ఉందన్నారు. అక్కడే ఉన్న రైతులకు ఫారం పాండ్ వల్ల కలిగే లాభాలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ శ్రీదేవి, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం మహాదానం...

### గర్భిణులకు అన్నదానం



గుత్తి, మేజర్ న్యూస్ : అన్ని దానాల్లో కన్న అన్నదానం ఎంతో గొప్పదని గుమ్మనూరు నారాయణ స్వామి పేర్కొన్నారు. గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అమ్మ శారదమ్మ, గుమ్మనూరు నారాయణ స్వామి సతీమణి త్రివేణి జ్ఞాపకార్థం తురక పల్లి గ్రామానికి చెందిన పరమేష్ శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు ఆయన సోదరులు గుమ్మనూరు నారాయణ స్వామి. గుమ్మనూరు శ్రీనివాసులు ఈ కార్యక్రమంలో పాల్గొని గర్భవతులకు అన్న దానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భవతులకు అన్న దానం చేయడం మంచి ఆలోచన అని అభినందించారు. గర్భిణీలకు అన్నదానం చేయడంతో తల్లి బిడ్డ కు పౌష్టికాహారం అందించడం మంచి సంకల్పం అన్నారు. ఇలా ప్రతి శుక్రవారం గర్భవతులకు ఉచితంగా అన్న దానం చేసేందుకు దాతలు ముందుకు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం అన్నదానం చేసిన పరమేష్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రికి సూపరింటెండెంట్ యల్లప్ప, టిడిపి పట్టణ అధ్యక్షుడు యంకే చౌదరి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ చికెన్ శీనా, రమేష్, నాయకులు దిల్కాశీనా, ప్రతాప్, లాయర్ సోమశేఖర్, కోనం కి కృష్ణ, బండారు ఆనంద్, మస్తానప్ప, చిన్న రెడ్డి, యాదవ్ లక్ష్మణ్ తో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు, డాక్టర్లు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## 535 సర్వేనెంబర్‌లో భూములు సాగు చేసుకుంటున్న పేద రైతులు..

### అహుడా వారుభూములు ఖాళీ చేయమంటున్నారు అంటూ నిరుపేద రైతుల ఆవేదన..



కూడేరు మేజర్ న్యూస్ : ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలంలోని కూడేరు గ్రామ పొలం సర్వే నెబర్ 535 లో రైతులు కురుగుంట లక్ష్మీదేవి, గానుగచిన్న పెద్దన్న, కురుబ అలివేళమ్మలు దాదాపు 50 సంవత్సరంలు నుండి 535 సర్వేనెంబర్ భూమిలో సాగు చేసుకునేవారు వీరి తాతగారు వీరి తదనంతరంతండ్రి గారు మరల వారి పిల్లలమైన మేం సాగు చేసుకుంటూ బోర్ల వేసుకొని అపొలంలోమామిడి, వేరుశనగ, కర్బుజ, టమోటా తదితర పంటలు సాగుచేసు కుంటున్నారు, అభూమి నందు ప్రభుత్వం తరపున అహుడా వారు వెంచర్ వేయాలంటూ అభూమిని ఖాళీ చేసి వెళ్లాలంటూ పేదరైతులైన మమ్ములను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు అని శుక్రవారం ఇంచార్జ్ మండల తాసిల్దార్ మహబూబ్ బాషా కు అర్జీ సమర్పించారు, వారు తాసిల్దార్‌తో మాట్లాడుతూ మాకు మాభూమిని అహుడా వారికి ఇచ్చినట్లయితే నిరుపేద రైతుల మైన మేము మాకు అహుడా వెంచర్ నందు మాభూమిలోనే మా కుటుంబ సభ్యులకు ప్లాట్లుఇవ్వాలని కోరారు,అదేవిధంగామాకు వేరే చోట అయిన సాగుభూమి ఏర్పాటు చేయాలని మా నిరుపేద కుటుంబాలకు న్యాయం చేయాలని జిల్లా మండల అధికారులను కోరుతున్నట్లు వారు తెలియజేశారు. ఈకార్యక్రమంలోటీడీపీ మండల నాయకులు పుట్టానరేష్, వెంకటేష్, బట్టి సంగప్ప, పూజారిసుబ్బరాయుడు, నాగశేకర్,తదితరులు పాల్గొన్నారు.

## రాక్రీట్ సంస్థ అవినీతిని తేల్చండి

▸▸ మొదటి పేజీ తరువాయి

చేసిన అక్రమాలు అన్నీ ఇన్నీ కావన్నారు. రాక్రీట్ సంస్థ ద్వారా 50వేల ఇళ్ల నిర్మాణాలు చేపట్టి ఇసుక, సిమెంట్, ఐరన్ ఇతర వాటిల్లో వందల కోట్లు దోపిడీ చేశారన్నారు. ఒక్క ఉమ్మడి అనంతపురం జిల్లాలోనే కాకుండా వైయస్ఆర్, పల్నాడు, గుంటూరు, ఎన్టీఆర్, ఏలూరు, విజయనగరం, విశాఖ జిల్లాల్లోని గృహ నిర్మాణ పనుల్లో అక్రమాలు జరిగాయన్నారు. వేల సంఖ్యలో ఇళ్లు నిర్మించామని గొప్పలు చెబుతున్న ఈ తోపు సంస్థ నిర్మించింది వందల సంఖ్యలో మాత్రమేనన్నారు. రాక్రీట్ సంస్థ అవినీతిని గమనించి వారు నిర్మిస్తున్న 13వేల ఇళ్లను గత ప్రభుత్వంలోనే రద్దు చేశారన్నారు. ఒక్కో ఇల్లు పునాది స్థాయి వరకు నిర్మించాక.. మొదటి విడతగా రూ.60 వేలు చెల్లించాలనే విషయాన్ని పక్కనపెట్టి ఆయా జిల్లాల్లో రాక్రీట్ సంస్థకు మాత్రం ఇళ్లు పూర్తయినట్టు అధికారులు కాగితాల్లో చూపించి కోట్లలో బిల్లులు చెల్లించారన్నారు. కొన్ని చోట్ల ఇళ్లు నిర్మించకుండా బిల్లులు కాజేయడంతో పాటు ఒకే పేరుతో పదుల సంఖ్యలో ఇళ్లు తీసుకున్నారన్నారు. దీనిపై మేము ముఖ్యమంత్రి చంద్రబాబుగారితో పాటు సంబంధిత శాఖ మంత్రికి ఆధారాలతో సహా ఫిర్యాదులు చేయగా.. విజిలెన్స్ ఎంక్వైరీకి ప్రభుత్వం



ఆదేశించిందన్నారు. విజిలెన్స్ విచారణ వేగంగా జరిపి కోట్లలో అవినీతికి పాల్పడిన రాక్రీట్ సంస్థ నుంచి ఆ మొత్తాన్ని రికవరీ చేయాలని కోరారు. గతంలో ప్రకాష్ రెడ్డి అక్రమాల మీద హౌసింగ్ అధికారులు ఒక నివేదిక సిద్ధం చేయగా అది బయటకు రాకుండా అధికారం అండతో తొక్కి పెట్టారన్నారు. ఆ నివేదికను కూడా తీసుకుంటే రాక్రీట్ అక్రమాలు పూర్తి స్థాయిలో బయటకొస్తాయన్నారు. ప్రకాష్ రెడ్డి అక్రమాలు ఇక్కడితో ఆగడం లేదని.. ఇళ్ళు నిర్మించడానికి వేరే రాష్ట్రం నుంచి వచ్చిన సబ్ కాంట్రాక్టర్ కు బిల్లులు ఇవ్వకుండా బెదిరించి వారి కార్మికులను బంధించిన గొప్ప చరిత్ర ఆయనకే దక్కుతుందన్నారు. లబ్దిదారుల జాబితా తీసుకుని.. వారికి ఇళ్లు దక్కాయా లేదా అన్నది కూడా పరిశీలించాలని సభ ద్వారా కోరారు. ఈ అవినీతి అక్రమాల వల్ల ఆరు సంవత్సరాలుగా సొంతింటి కలను నెరవేర్చుకోలేని పేదలకు న్యాయం చేయాలని గృహ నిర్మాణశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

అమలు చేసి నిజమైన బాధితులకు న్యాయం చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసులను అనలైజ్ చేయాలన్నారు. అన్ని ఎస్సీ, ఎస్టీ కేసుల్లో బాధితులకు పరిహారం అందించాలని, ఇందుకు సంబంధించి ప్రభుత్వం నుంచి 58 లక్షల రూపాయలు నిధులు రావడం జరిగిందని, బాధితులకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జిల్లా స్థాయి విజిలెన్స్ , మానిటరింగ్ కమిటీ సభ్యులు సమాజంలో ఉన్న చిన్నచూపు చూస్తున్న దళితుల అభివృద్ధికి కష్టపడి పని చేస్తున్నారన్నారు. డా.బిఆర్. అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగ స్ఫూర్తిని ఖచ్చితంగా కాపాడుకుని భవిష్యత్ తరాల వారికోసం ఇచ్చినటువంటి ప్రతిపాదనలు అమలు చేసేందుకు అధికారులు సహకారం అందించాలన్నారు. జిల్లా అసైన్మెంట్ కమిటీ ఏర్పాటు చేసి దళితులు కూడా వ్యవసాయం చేసుకోవాలని, భూములు లేని నిరుపేద కుటుంబాలకు భూమి ఇవ్వాలన్నారు. ప్రధాన హాస్టల్ లలో సిఎస్ఆర్ నిధుల నుంచి కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేస్తామని, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ హాస్టల్ లలో మూడు చోట్ల మూడు ల్యాబ్ లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. కులాంతర వివాహం చేసుకున్న వారికి ఆర్థికంగా ఆదుకోవడానికి కేంద్రం నుంచి అవసరమైన సహాయ అందించేలా చూస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల నమోదు స్టేషన్లలో జరుగుతున్నాయని, కేసుల మానిటర్ చేసేటప్పుడు స్టేషన్ వారిగా వెళ్లి చేయాలన్నారు. కేసు పెడితే 100 శాతం నమోదు చేయాలని, నిజమైన బాధితులకు న్యాయం చేయాలన్నారు. భూమికి సంబంధించి ఒక ప్రత్యేకమైన గ్రీవెన్స్ నిర్వహించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట ఎస్సీలకు స్మశాన వాటికలు ఏర్పాటు చేయాలని సూచించారు. విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులు దాస్, యల్లన్న, సాకే చిరంజీవి, ఇమామ్ వలీ, రామన్న మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కేసులకు సంబంధించి కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఇన్ వాల్వ్ కావాలని, బాధితులకు సలహాలు, సూచనలు అందించాలని కోరారు. జిల్లాలో 399 గ్రామాల్లో దళితులకు స్మశాన వాటికలు ఏర్పాటు చేశారని, మిగిలిన గ్రామాల్లో స్మశాన వాటికలు ఏర్పాటు చేయాలని, నగరంలోని గిల్డ్ ఆఫ్ స్కూల్ వద్ద హాస్టల్ కు అడ్డంగా వాహనాలు నిలుపుతున్నారని, తగిన చర్యలు తీసుకోవాలన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్, ఆణిముత్యాలు పథకాలను మళ్లీ మొదలు పెట్టాలని, ఎస్సీ హాస్టళ్ల మరమ్మతులు పూర్తి చేయాలని, కురుగుంట వైయస్సార్ కాలనీలో కాలువ వెడల్పు చేసి నీరు వెళ్లేలా చూడాలని, ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, బాధితుల కేసులకు కౌంటర్ కేసులు వేయడాన్ని ప్రోత్సహించరాదని, ఎస్సీ కార్పొరేషన్ కు సంబంధించిన స్థలాలను గుర్తించి అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని, అట్రాసిటీ బాధితులకు సంబంధించి మూడు నెలల్లోగా రిపోర్ట్ అందించాలన్నారు. ఇప్పటివరకు కొంతమంది ఎస్సీ, ఎస్టీ కేసుల్లో పరిహారం అందలేదని, పరిహారం అందించాలని, సభ్యులకు ఐడీ కార్డులు ఇవ్వాలని, సివిల్ రైట్స్ డేకి సభ్యులను పిలవాలని, ఆయా శాఖల పరిధిలో ముస్లిం అధికారులు, పోలీసులకు, సిబ్బందికి రంజాన్ వేళ ప్రభుత్వం ఇచ్చిన జీవో మేరకు 4 గంటలకు వెళ్లేలా విధుల్లో సడలింపు సమయాలను అమలు చేయాలని కోరారు.ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మాలోల, సోషల్ వెల్ఫేర్ జెడి రాధిక, ఆర్డీఓలు కేశవనాయుడు, వసంతబాబు, శ్రీనివాస్, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, జిల్లా ఉపాధి కల్పన అధికారి కళ్యాణి, ఏడిసిసి బ్యాంక్ సీఈవో సురేఖ రాణి, డిఎస్పిలు, విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులు, కలెక్టరేట్ సి సెక్షన్ సూపరింటెండెంట్ వసంతలత, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, తదితరులు పాల్గొన్నారు.

## కాదలూరులో రీ సర్వేలో భాగంగా గ్రామస్తులతో సమావేశమైన తహసిల్దార్ మునివేలు

### అభ్యంతరాలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు విజ్ఞప్తి చేసిన తాసిల్దార్ మునివేలు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని కాదలూరు పంచాయతీలో శుక్రవారం రీ సర్వే లో భాగంగా గ్రామస్తులతో సమావేశమైన తాసిల్దార్ మునివేలు. అనంతరం రీ సర్వేలో భాగంగా ఏవైనా అభ్యంతరాలు, అర్జీలు ఉంటే స్థానిక సచివాలయంలో కానీ లేదా తమరు దృష్టి కి తీసుకురావాలని తాసిల్దార్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వేలో ఏదైనా సమస్య తలెత్తితే రీసర్వే లోపల పరిష్కారానికి మార్గం చూపుతామని ఆయన అన్నారు. ఈ అవకాశాన్ని గ్రామస్తులు అందరూ వినియోగించుకోవాలని తాసిల్దార్ కోరారు. కాదలూరు పంచాయతీలో దాదాపు 25 రోజులు పాటు రిసర్వ కొనసాగుతున్నట్లు ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు శివరాజ్, రఘు, సచివాల సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైసిపి నాయకుడు మైనాపురం రాము వైసీపీని వీడి టిడిపిలోకి చేరిక



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు మండలంలోని ఓబులాపురం గ్రామపంచాయతీ అధ్యక్షుడు రాజేష్, బూత్ ఇన్చార్జ్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కుటుంబ సాధికార సారధుల సభ కార్యక్రమంలో మైనాపురం గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు మైనాపురం రాము వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా అతనిని గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మా నాయకుడిపై హద్దు మీరి మాట్లాడితే సహించం

### వాసగిరి మణికంఠ మాటలు జాగ్రత్త



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : మా వైకాపా అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై ఎవరైనా హద్దు మీరి మాట్లాడితే సహించమని, ఆయనను విమర్శించే స్థాయి జనసేన నాయకుడు వాసగిరి మణికంఠకు లేదని మాటలు జాగ్రత్తగా మాట్లాడాలని గుంతకల్లు పట్టణ అధ్యక్షుడు ఎండిఆర్ ఖాలిల్, గుంతకల్లు నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షుడు అబ్దుల్ భాసిద్, ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు సాయిపోగుల విరేష్, కౌన్సిలర్ లింగన్న, వైఎస్ఆర్‌ఎస్యు రాష్ట్ర నాయకుడు వంశీ యాదవ్ హెచ్చరించారు. గుంతకల్లు పట్టణంలోనే వైకాపా క్యాంపు కార్యాలయంలో వైకాపా నాయకులు శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసలు ఎటువంటి క్యాడర్ లేనటువంటి వ్యక్తి వాసగిరి మణికంఠ అని, ఊరికినే కేడర్ పేరు చెప్పుకుంటూ పబ్లిసిటీ కావాలని ఉద్దేశంతో జగన్మోహన్ రెడ్డిని ఇష్టానుసారంగా మాట్లాడితే ఖబడ్దార్ అని హెచ్చరించారు. అసలు నీ స్థాయి ఏంటి నువ్వు మాట్లాడే మాటలు ఏంటి అని మండిపడ్డారు. సమావేశం ఏర్పాటు చేస్తే తమ నాయకులను కనీసం కూర్చోబెట్టకుండా గంటలపాటు నిలబెట్టి మర్యాద లేకుండా ప్రవర్తించడం ఎంతవరకు న్యాయమని, నువ్వు మా నాయకుడిని అలాంటి మాటలు మాట్లాడితే ఊరుకోమని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు మండల అధ్యక్షుడు రాము, ఎస్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు కొనకొండ్ల అంజి, పంచాయతీ విభాగం నియోజకవర్గం అధ్యక్షుడు తిక్కస్వామి, బిసి సెల్ అధ్యక్షుడు రంగస్వామి, వైఎస్ఆర్‌ఎస్యు నియోజకవర్గం అధ్యక్షుడు నక్క నారప్ప, వాణిజ్య విభాగం నియోజికవర్గం అధ్యక్షుడు షాబుద్దీన్, పార్టీ సీనియర్ నాయకుడు దాసరి పురేష్, రంగ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గవి మఠం పీఠాధిపతుల..

▸▸ మొదటి పేజీ తరువాయి





రాజన్న గౌడ్, వీరశైవ సంక్షేమ సమాజం ప్రతినిధులు, గవి మఠం సిబ్బంది పీఠాధిపతులకు పూలమాలలతో ప్రత్యేక పూజలు ఆచరించారు. తదుపరి సహాయ కమిషనర్ రాణి పీఠాధిపతులను ప్రత్యేక పల్లకిలో కూర్చోబెట్టి ఆయన పాదానికి బంగారు గండపెండెరాన్ని తొడిగారు. అక్కడి నుంచి వెళతాళాలు మంగళ వాయిద్యాలు నడుమ స్వామివారిని గవి మఠం వరకు పట్టణ పురవీధుల వెంబడి ఊరేగించారు. పీఠాధిపతులను దర్శించుకునేందుకు పట్టణ ప్రజలు, భక్తులు రోడ్డు పొడవునా పోటెత్తారు. స్వామిని దర్శించుకుని ఆయన ఆశీర్వచనం తీసుకున్నారు. సాంప్రదాయ కళాకారుల నృత్యాలు, విశేష వేషధారణలు గ్రామోత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దారి పొడవునా విశిష్ట కళారూపాలు భక్తులను ఆకట్టుకున్నాయి. అడ్డ పల్లకి మహోత్సవంలో గవి గజలక్ష్మి ( ఏనుగు ) ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మధ్యాహ్నం రెండు గంటలకు గ్రామోత్సవం గవి మఠం సంస్థానానికి చేరడంతో అడ్డపల్లికి మహోత్సవం ముగిసింది. ఈ కార్యక్రమంలో వీరశైవ సంక్షేమ సమాజం ప్రతినిధులు నాగన్న గౌడ్, పాటిల్ నిరంజన్ గౌడ్, మోపిడి చంద్ర, ఆమిద్యాల యోగేష్, చీకుల గురికీ బొజ్జప్ప, ఎంపీ మల్లికార్జున, గవి మఠం సిబ్బంది గోపాలకృష్ణ, నారాయణస్వామి, రఘు, వెంకటేశులు, కరిబసి, గణేష్, వడ్డెర్ల సేవా సంఘం సభ్యులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. అడ్డ పల్లకి మహోత్సవంలో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా గుంతకల్లు డిఎస్పి ఆదేశాల మేరకు ఉరవకొండ అర్బన్ సీఐ మహానంది పర్యవేక్షణలో ఎస్సై జనార్దన్ నాయుడు తన సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు పెంచారు.

## ఆచార్య...అంతా మిథ్య!!

▸▸ మొదటి పేజీ తరువాయి




ద్వారా అడిగినా అక్కడి అధికారులు ఇవ్వరు. ఆ సమాచారం ఇవ్వకూడదు మీకు వీలైతే డైరెక్ట్ గా డైరెక్టర్ కార్యాలయాన్ని సంప్రదించండి, వారు ఆదేశించినా తాము సైతం ఇక్కడ సమాచారాన్ని ఇవ్వడానికి వీలు పడదని తెగేసి చెప్పేస్తున్నాడు ఓ సీనియర్ అధికారి. ఆ అధికారి ఈ కార్యాలయంలో ఎట్లా పాగా వేశాడని 'మేజర్ న్యూస్' పరిశీలన చేయగా గతంలో నిజాయితీగా పనిచేసిన ఓ సీనియర్ అధికారినీ ఇక్కడి నుండి తప్పించి ఆ స్థానంలోకి ఆ అమాత్యుల చొరవతో నీది తెనాలే నాది తెనాలే!! మనది ఒకే కులం అన్నట్లుగా తిష్ట వేశాడని తెలిసింది. ఇక ఆమె ఆశీస్సులే ఆసరాగా విచ్చలవిడిగా ఎవరికి అనుమానం రాని విధంగా ఆ శాఖలో అవినీతిని పరవళ్ళు తొక్కిస్తున్నాడని తెలిసింది. ఆ మొత్తం సమాచారాన్ని 'మేజర్ న్యూస్' అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా మరో కథనంలో ఆధారాలతో వివరించే ప్రయత్నం చేస్తుంది.

## మానవత్వం చాటుకున్న ఎంపీ అంబికా లక్ష్మి నారాయణ



**తాడిపత్రి మేజర్ న్యూస్:** మండలం పరిధిలోని అక్కన్న పల్లె గ్రామానికి చెందిన తలారి నాగరాజు కుమారుడు తలారి మణికంఠ 14 సం గత మూడు నెలల క్రితం పని నిమిత్తం తాడిపత్రి కి బైక్ పై వెళ్తుండగా ప్రమాదం జరగడంతో మణికంఠ కి తలకు బలమైన గాయమైంది. ఈ ప్రమాదంతో మణికంఠ కోమాలోకి పోవడం తో తల భాగంలో పస్టు ఆపరేషన్ జరిగినది.రెండో సారి కూడామణికంఠ కు ఆపరేషన్ అవసరంఅని నిర్ధారించడం జరిగింది. అయితే మణికంఠ తండ్రి నాగరాజు కు ఇదివరకే జరిగిన ప్రమాదంలో రెండు కాళ్ళు కోల్పోవడం జరిగినది. వారి కుటుంబ దీనస్థితితో ఆర్థిక స్థోమత లేక తన కూమారినికి వైద్యం చెయించుకోలేక అనంతపురం జిల్లా ఎంపీ అంబికా లక్ష్మి నారాయణ కి విన్నవించాడు. వెంటనే స్పందించిన ఎంపీ అంబికా లక్ష్మి నారాయణ గాయపడిన మణికంఠ కు ఆపరేషన్ విషయమై పలువురు డాక్టర్లతో చర్చించి తోందర్లోనే ఆపరేషన్ జరగాలని కోరారు. స్పందించిన ఎంపీ అంబికా లక్ష్మి నారాయణ కి వాల్మీకి ఉద్యోగస్తుల సంఘం జిల్లా అధ్యక్షుడు దాసని గంగాధర్, మరియు కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీటి రామాంజనేయులు, మరియు ఆంధ్రప్రదేశ్ వాల్మీకి సంఘం కడప జిల్లా గౌరవ అధ్యక్షులు ఎర్రగుడి మునయ్య , వాల్మీకి సంఘం కడప జిల్లా నాయకులు బుడ్డన్నగారి గుర్రప్ప ,రైతు సంఘం నాయకులు ఎన్.గోపాలకృష్ణ, వరదరాజు లు, పెద్ద య్య,తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ ఐ.టి.ఐలో పీఎం నేషనల్ అప్రెంటిషిప్ మేళా

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం లోని ప్రభుత్వ బాలుర ఐ.టి.ఐలో ఈనెల 10 వ తేది సోమవారం ఉదయం 10 గం లకు ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రామమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ కంపెనీ ప్రతినిధులు పాల్గొని విద్యార్థులను అప్రెంటిషిప్ కొరకు ఎంపిక చేసుకుంటారు. ఐటిఐ ఉత్తీర్ణులై ఎన్ టి సి పొందిన ప్రతి విద్యార్థి హాజరై అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హాజరయ్యే అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు, రెండు సెట్లు నకలు సెట్లు తీసుకొని రావాలి. ఈ అప్రెంటిషిప్ మేళాను విజయవంతం చేయవలసినదిగా ప్రభుత్వ బాలుర ప్రిన్సిపాల్ సి. రామ మూర్తి తెలిపారు.

## జీడిపల్లి రిజర్వాయర్‌లో గుర్తు తెలియని మహిళ మృతదేహం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండల పరిధిలోని రామసాగరం గ్రామం వద్ద జీడిపల్లి రిజర్వాయర్ నందు గుర్తు తెలియని మృతదేహం నీటిలో తేలాడుతుండడంతో, మృతి చెందిన మహిళ వయసు సుమారు 50 నుండి 60 సంవత్సరాలు మధ్యన ఉంటుందని, రెండు చేతులమీద ముగ్గుల బొమ్మలు కలిగిన పచ్చబొట్లు కలవు, శరీరం పైన ఎర్రటి జాకెట్ ధరించి ఉందని, గత కొన్ని రోజులుగా నీటి నందు మునిగి ఉండటం వల్ల మృతదేహం అంతా ఉబ్బి పోయి ఉండి, కాళ్ళు మరియు చేతుల పైన గల చర్మము అంత తెల్లగా పాలిపోయి ఊడిపోయి శరీరము అంత ఎర్రగా ఉంది. మృతురాలి శారీరం పై ఎక్కడ గాయాలు లేవు సదరు విషయమై బెళుగుప్ప ఎస్సై శివ మరియు ట్రైని డిఎస్పి అస్రాఫ్ అలీ సంఘటనా స్థలాన్ని సందర్శించి శవము స్థితి గతులను పరిశీలించి కేసు నమోదు చేయడమైనది.

## ఆధారాలు చూపించి ద్విచక్ర వాహనాలు తీసుకెళ్ళండి : ఎస్ఐ సాగర్



**నార్పల,మేజర్ న్యూస్ :** నార్పల మండల పోలీసు స్టేషన్ పరిధిలో సీఆర్ నెంబర్ 155/2023 యూ/యస్ 102 సీఆర్ పీసీ కేసులోని సుమారు పది ద్విచక్ర వాహనలు నార్పల పోలీసు స్టేషన్ నందు ఉన్నాయని,ఆ వాహనాలకు ఎటువంటి ఆధారాలు లేవని ఎవరైనా ఆధారాలు వున్న వాహన యజమానులు తగిన ఆధారాలతో వస్తే వారి టూవీలర్లను వారికి అందిస్తామని ఎస్ఐ సాగర్ తెలియజేశారు.ఆధారాలు లేని వాహానాలను వేలం వేయడం జరుగుతుందని ఆయన ఓ ప్రకటనలో తెలిపారు.

## వడ్డెర్లకు రాజకీయంగా చట్టసభల్లో ప్రాధాన్యత కల్పించాలి

### టీడీపీ ఆవిర్భావం నుంచి వడ్డెరలు అండగా ఉన్నారు

### వడ్డెర సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కుంచపు వెంకటేశులు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** వడ్డెర్లకు రాజకీయంగా చట్టసభల్లో ప్రాధాన్యత కల్పించాలని వడ్డెర సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కుంచపు వెంకటేశులు కోరారు. శుక్రవారం నగరంలోని వడ్డెర్ల సంఘం జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వడ్డెర సమాజానికి రాజకీయ న్యాయం చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 30 లక్షల మంది జనాభా కలిగిన వడ్డెర బీసీ కులం, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీకి అండగా నిలుస్తూ వచ్చిందన్నారు. నందమూరి తారక రామారావు పిలుపుతో.. వడ్డెర సామాజికవర్గం పూర్తిగా తెలుగుదేశం పార్టీకి మద్దతుగా ఉందని, అలాగే నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో యువనేత నారా లోకేష్ 'యువగళం' పాదయాత్ర ద్వారా వడ్డెర్ల సమస్యలు, వారి ఆర్థిక పరిస్థితులను అర్థం చేసుకొని పెద్దపీట వేసిందని తెలిపారు. వడ్డెర కులానికి రాజకీయంగా సరైన ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రస్తుతం ఇవ్వనున్న ఎమ్మెల్సీ నామినేటెడ్ పోస్టుల్లో, కార్పొరేషన్ చైర్మన్ పదవులు కేటాయించాలని కోరారు. టీడీపీ మద్దతుతోనే వడ్డెర కుల అభివృద్ధి సాధ్యమవుతుందని, కావున భవిష్యత్తులో వడ్డెర్లకు రాజకీయంగా మరింత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో వడ్డెర నాయకులు మల్లికార్జున, బ్రహ్మయ్య, భాస్కర్, తాతయ్య తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ఈనెల 17వ తేదీ నుండి 31వ తేదీ వరకు పదవ తరగతి ఫబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఆర్టీసీ యాజమాన్యం శుభవార్త చెప్పింది. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు బస్ పాస్ లేకపోయినా హాల్ టికెట్ చూపి పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చని తెలిపింది. ఈ విషయం పై ఆయా బస్సు డ్రైవర్లు, కండెక్టర్లను కూడా ఆదేశించినట్లు రాయదుర్గం డిపో మేనేజర్ శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. ఫబ్లిక్ హాలిడేస్ లలోను పరీక్షలు ఉంటే అనుమతించాలని యాజమాన్యం సూచించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## గంగవరం ఉన్నత పాఠశాల విద్యార్థినికి ఎన్ఎంఎంఎస్ మెరిట్ స్కాలర్ షిప్



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని గంట్ల చైత్ర ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ కు ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయుడు రాజశేఖర్ రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎనిమిదవ తరగతి చదువుతున్న గంట్ల చైత్ర 2024–25 సంవత్సరంకు ఎన్ఎంఎంఎస్ పరీక్షల్లో మెరిట్ స్కాలర్షిప్ కు ఎంపిక అయిందని, ఈ పరీక్షల అర్హత సాధించిన విద్యార్థులకు నాలుగు సంవత్సరాలు పాటు సంవత్సరం రూ.12000ల చొప్పున రూ.48వేల రూపాయలు స్కాలర్షిప్ అందిస్తారని తెలిపారు. గంట్ల చైత్రకు మెరిట్ స్కాలర్షిప్ గైడ్ చేసిన ఉపాధ్యాయురాలు వెంకటలక్ష్మికి, ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి విద్యార్థిని తల్లిదండ్రులు జి ప్రకాష్, జి లత (ఎస్ఎంసి నెంబర్) ఉపాధ్యాయులు పి. రవీందర్ రెడ్డి, జె నారాయణస్వామి, పి పవన్ కుమార్, కె ఎర్ర స్వామి బిసి తిమ్మరాజు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## బడి రుణం తీర్చుకున్న పూర్వ విద్యార్థులు




**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు చదువుకున్న బడి కిరుణం తీర్చుకుందాం అనే కార్యక్రమంలో భాగంగా రిటైర్డ్ ఉపాధ్యాయులు రాజన్న, లింగన్న ఇద్దరు కలిసి చదువుకున్న పాఠశాలకు 5 ఎస్ టైప్ చైర్స్ ఇవ్వడం జరిగింది. పాఠశాలకు ఎస్ టైప్ చైర్ను ఇచ్చిన రిటైర్డ్ ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్, కమిటీ చైర్మన్ రుద్రయ్య అభినందించారు.

## కనేకల్లు లో చేతివాటం చూపిస్తున్న దొంగలు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్లు మండలంలో వరస చోరీలతో మండల ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. గత నెలలోపే మూడు దొంగతనాలకు దొంగలు చేతబడి చూపించారు. కనేకల్ మండల పరిధిలోని సొల్లాపురం గ్రామంలో గత మూడు రోజుల క్రితం డబ్బుతో దొంగలు హుడాయించారు. 20 రోజుల క్రితం కనేకల్ మండల కేంద్రం మెయిన్ రోడ్డు డాక్టర్ అంబేద్కర్ విగ్రహం ఎదురుంగా గల కిరాణా షాప్ లో రేఖలను కోసి 30 వేల రూపాయలు విలువగల సామాగ్రిని దొంగలించారు. ఈ రెండు దొంగతనాలు మరొక ముందే కనేకల్ మండల పరిధిలోని మారంపల్లి గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయం నందు దేవాలయాల గేటు బీగాలను పగలగొట్టి హుండీ చివరికి విశ్వప్రయత్నం చేసి చివరికి చిల్లరతో సరిచేసుకుని దొంగ హుడాయించారు. ఈ సన్నివేశం అంతా సీసీ కెమెరాలో నమోదయింది. దొంగ తన ముఖాన్ని అందరికీ కనిపించేలా కనపడుతుంది. ఇలా దొంగలు నెలలోపే మూడు చోట్ల దొంగతనాలకు పాల్పడినడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసుకున్నారు.

## చెత్త నుంచి సంపద సృష్టితో... పంచాయతీలకు మెరుగైన ఆదాయం

### ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా ప్రతి పంచాయతీ పరిధిలో తడి చెత్త, పొడి చెత్త సేకరణ పకడ్బందీగా చేపట్టి, చెత్త నుంచి సంపద సృష్టిస్తే పంచాయితీలకు మెరుగైన ఆదాయం సమకూర్చాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని, పంచాయతీ కార్యదర్శులు ఆదిశగా చర్యలు చేపట్టాలని ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్ తెలిపారు. మండలంలోని రాయంపల్లి గ్రామపంచాయతీలో చెత్త నుంచి సంపద తయారు చేసే కార్యక్రమానికి శుక్రవారం ఎంపీడీవో రవి ప్రసాద్, జిల్లా తెదేపా ఉపాధ్యక్షులు రేగాటి నాగరాజు, గ్రామ పెద్దలు ప్రభాకర్ రెడ్డితో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటి నుంచి సేకరించిన తడి చెత్త, పొడి చెత్త ను నానబెట్టి ఏర్పాటు చేసిన బెడ్డింగ్ లోకి వానపాములను వదిలారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ చెత్త నుంచి సంపద సృష్టించి పంచాయతీలకు ఆదాయం సమకూర్చాలన్న లక్ష్యంతో ఊరికి దూరంగా డంపింగ్ యార్డులు నిర్మించినట్లు గుర్తు చేశారు.. తయారైన ఎరువులు స్థానికంగా ఉండే రైతులకు విక్రయించి పంచాయతీ ఆదాయాన్ని మెరుగు పరుచుకోవాలని సూచించారు. ఇకనుంచి అన్ని పంచాయితీల్లో డంపింగ్ యార్డ్ నిర్వహణ పారదర్శకంగా చేపట్టి, తడి చెత్త, పొడి చెత్త నుంచి సంపద సృష్టి పనులు పెరుగుపరుచుకోవాలని ఎంపీడీవో రవి ప్రసాద్ కోరారు. ఈ సందర్భంగా క్లాప్ మిత్రులు వెంకట్ రాముడు, రామాంజనేయులు శాలువులతో సత్కరించి, వారికి యూనిఫామ్, ఆయిల్, సబ్బులు, గ్లౌజు లు, డెటాల్ కిట్టు పంపిణీ చేశారు. డంపింగ్ కేంద్రం వద్ద మొక్కలు నాటి వాటికి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వశీకేరి మహేష్, సచివాలయ కార్యదర్శి హనుమంత్ రెడ్డి, డిజిటల్ అసిస్టెంట్ సాగర్ కుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఎడ్విన్, వెల్ఫేర్ అసిస్టెంట్ విశ్వనాథ్, ఉద్యాన శాఖ సహాయకురాలు మీనాక్షి, మహిళా పోలీస్ పక్రుణ్ణి, ఏఎన్ఎం సలీమా బేగం, అంగన్వాడి సిబ్బంది రేణుక, జ్యోతి, ఆశా కార్యకర్త ఆశాశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# అనధికార లేఔట్లపై అహుడ ఉక్కు పాదం...

స్పందించకపోతే భారీ జరిమానా...

చైర్మన్ టిసి వరుణ్ హెచ్చరిక...

చైర్మన్ టిసి వరుణ్.. వైస్ చైర్పర్సన్ శివ నారాయణ శర్మ ఆదేశాలతో కదిలిన అధికార యంత్రాంగం

మూడు లే అవుట్‌లలో సరిహద్దు రాళ్లు తొలగింపు... కఠిన ఆదేశాలు జారీ...



అనధికార లేవట్లపై చర్యలు తీసుకోవాలని ఫిబ్రవరి 25న అధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆదేశాలు ఇస్తున్న చైర్మన్ టీసీ వరుణ్



అనధికార లేఔట్లలో సరిహద్దురాళ్లను తొలగిస్తున్న అహుడ అధికారులు, సిబ్బంది

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** అనంతపురం హిందూపురం డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో అనధికార లేఔట్లపై అహుడ చైర్మన్ టి సి వరుణ్ కన్నెర్ర చేశారు. ఫిబ్రవరి 25వ తేదీన అహుడ అధికారులతో స్థానిక కార్యాలయంలో సమావేశం నిర్వహించి, అక్రమంగా వేసిన లేఅవుట్లుపై చర్యలు తీసుకోవాలని చైర్మన్ టిసి వరుణ్ ఆదేశించిన విషయం విధితమే. చైర్మన్ టి సి వరుణ్, వైస్ చైర్పర్సన్ శివ నారాయణ శర్మ ఆదేశాల మేరకు ఏర్పాటైన రెండు ఎన్ఫోర్స్మెంట్ బృందాలు అక్రమ లేఅవుట్ల సంబంధిత పంచాయతీ అధికారులను సమన్వయ పరుచుకొని పై చర్యలకు ఉపక్రమించాయి. అందులో భాగంగా శుక్రవారం కందుకూరు ఎంఐజి లేఅవుట్ తూర్పు, దక్షిణ బాగన వేసిన రెండు అక్రమ లేఔట్లు, రామినేపల్లి లో వేసిన మరో అక్రమ లేఅవుట్ లో అహుడ ప్లానింగ్ ఆఫీసర్ ఇషాక్, జూనియర్ ప్లానింగ్ ఆఫీసర్ హరీష్ చౌదరి, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున, సిబ్బందితో కలిసి సరిహద్దు రాళ్లను, కాంపౌండ్ ఫెన్సింగ్ లను తొలగించారు. అక్రమ లేఔట్ లు వేసిన ఎస్ వి ఆర్ ఎస్, హెచ్ జె ఇన్ఫ్రా యజమానులకు వెంటనే అహూడ నుండి లేఅవుట్ అనుమతులు పొందాలని తాఖీదులు జారీ చేశారు. ఎవరైనా గాని అనుమతులు తీసుకోని పక్షంలో చైర్మన్/ వైస్ చైర్మన్ ఆదేశాల మేరకు అలాంటి లేఅవుట్లను పూర్తిగా తొలగించి భారీ జరిమానాలు కూడా విధిస్తామని ప్లానింగ్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ టిసి వరుణ్ మాట్లాడుతూ.. అహుడ పరిధిలో సామాన్య ప్రజలకు కనీస వసతులు కల్పించకుండా మభ్యపెడుతూ ఇబ్బందిని కలగజేస్తూ వెలిసే అక్రమ లేఔట్లకు ఆస్కారమే లేదన్నారు.

తాము ఏర్పాటు చేసిన రెండు ఎన్ఫోర్స్మెంట్ బృందాలు అనంతపురం హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ పరిధిలో విస్తృతంగా పర్యటించి ఎక్కడ అక్రమ లేఅవుట్లు వేసిన వాటిని తొలగించడంతోపాటు శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరు లేఅవుట్ లు వేయాలన్న తప్పకుండా అహుడ అనుమ తి తీసుకోవాలని చైర్మన్ టిసి వరుణ్ స్పష్టం చేశారు. అనుమతులు తీసుకోని లేఅవుట్ లలో ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయకుండా ఆయా సబ్ రిజిస్ట్రర్లకు అహుడ తరపున లేఖలు ఇస్తూ అక్కడి పంచాయతీ సెక్రటరీలకు ఎలాంటి అనుమతులు ఇవ్వరాదని కఠిన ఆదేశాలు జారీ చేస్తామని తెలియజేశారు.

### చౌక దుకాణాల్లో

# డీలర్ల అవక తవకలు

- డబ్బాలతో బియ్యం పంపిణీ
- స్టోర్ డీలర్ల స్థానంలో వార్డు ఇంచార్జుల పెత్తనం
- మామూళ్ల కోసం నెలనెలా పాకెట్ బియ్యం ఇవ్వాల్సిందే
- పేదల బియ్యం ... పెద్దల భోజ్యంగా మారిన వైనం
- తూకాలలో మోసాలు ... పట్టించుకోని అధికారులు





**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం నియోజకవర్గంలో చౌకధాన్యపు డిపోల్లో డీలర్లు తక్కువ తూకాలు, మోసాలతో అవకతవకలకు పాల్పడుతు న్నారు. రేషన్ కార్డుదారులు స్టోర్ (చౌకధాన్యపు డిపో) కు వెల్లి కార్డులో సభ్యులను బట్టి 10, 15, 20, 25 కిలోల బియ్యం తీసుకుంటారు. అయితే లబ్దిదారులకు మాత్రం 2 నుండి 5 కిలోల వరకు బియ్యం తక్కువ తూకం వస్తున్నట్లు రేషన్ కార్డు దారులు లబోదిబోమంటున్నారు.

**రెండు స్టాక్ పాయింట్లు ... 219 స్టోర్లు :**

రాయదుర్గం నియోజకవర్గంలో రాయదుర్గం, కణేకల్లులో స్టాక్ పాయింట్లు ఉన్నాయి. రాయదుర్గం పరిధిలోని పట్టణంలో 23, రూరల్ లో 32, గుమ్మగట్టలో 44, డి.హీరేహాళ్ లో 34 స్టోర్లు మొత్తం 133 స్టోర్లు ఉండగా, కణేకల్లు స్టాక్ పాయింట్ పరిధిలో కణేకల్లు మండలంలో 47, బొమ్మనహాళ్ మండలంలో 39 స్టోర్లు ఉన్నాయి. రెండు స్టాక్ పాయింట్లలో మొత్తం 219 స్టోర్లు ఉన్నాయి.

**ప్రభుత్వం మారింది .. డీలర్లు మారారు:**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పాత స్టోర్ డీలర్ల స్థానంలో కొత్తవారిని నియమించారు. ఇంతవరకు బాగానే ఉన్నా, గతంలో ఎన్నడూ లేని విధంగా ఆయా స్టోర్ల కు డీలర్ తో పాటు వార్డు ఇంచార్జులు పెత్తనం చెలాయించడం పలు విమర్శలకు తావిస్తోంది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కొత్త పద్దతికి తెరలేపారు. అధికారులతో పాటు మరికొంతమందికి మామూళ్లు ఇవ్వాల్సి ఉందని ప్రతినెలా 50 కిలోల బియ్యం పాకెట్ డీలర్ల అసోసియేషన్ కు ఇవ్వాల్సి ఉందని స్వయంగా స్టోర్ డీలర్లే ఆరోపిస్తున్నారు. అసలే తూకాలు తక్కువ, దానికి తోడునెలనెలా పాకెట్ బియ్యం ఇవ్వడం వల్ల రేషన్ కార్డు దారులకు ఎలా న్యాయం చేయాలని డీలర్లు వాపోతున్నారు. స్టాక్ ప్రకారం బియ్యాన్ని తూకం వేసి ఇవ్వాల్సి ఉన్నా వారు కూడా తూకాలు తక్కువగా ఇస్తున్నందున, మేము తూకాలు తక్కువ వేస్తూ మోసాలకు పాల్పడాల్సి వస్తుందని బాహటంగా పేర్కొంటున్నారు. వెరసి పేదల బియ్యం పెత్తందారుల భోజ్యంగా మారాయి. స్టోర్ డీలర్లకి వచ్చే అరకొర కమీషన్ లో వార్డు ఇంచార్జులకు వాటా ఇవ్వాల్సి ఉంటుందని డీలర్లు విమర్శిస్తున్నారు. ఏది ఏమైనా స్టోర్ డీలర్లు, కూటమి ప్రభుత్వంలో కొత్తగా వచ్చిన వార్డు ఇంచార్జులు కలిసి జాతీయ ఆహారభద్రత కు తూట్లు పొడుస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పేదవాడు మూడు పూటలా అన్నం తినాలని స్వర్గీయ నందమూరి తారకరామారావు ఎంతో సదుద్దేశ్యంతో ప్రవేశపెట్టిన చౌకధాన్యపు డిపోలు నేడు అక్రమాలకు నిలయాలుగా మారాయి. గాదెకింద పందికొక్కులు దూరి బియ్యం బొక్కిన చందంగా డీలర్లు, వార్డు ఇంచార్జులు బియ్యం బొక్కుతూ పేద ప్రజల కడుపు కొడుతున్నా, మామూళ్ల మత్తులో జోగుతున్న అధికారులు మాత్రం తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించి చేతులు దులుపుకోవడం సిగ్గుచేటని మోసపోతున్న లబ్దిదారులు ఆరోపిస్తున్నారు. ఇందులో ముఖ్యంగా 30వ వార్డు, 1వ వార్డులో డీలర్లను పక్కకు పెట్టి, వార్డు ఇంచార్జులైన బళే శంకర్ , తిప్పేస్వామి బియ్యం వేస్తూ, మోసాలకు పాల్పడుతున్నారు. మిగిల్చిన బియ్యాన్ని గుట్టుచప్పుడు కాకుండా అమ్మి సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

**ఎవరికోసం 50 కిలోల బియ్యం పట్టుకుంటున్నారు?**



**బి.మల్లికార్జున, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు**

ప్రతినెలా వచ్చే కోటా ప్రకారం స్టోర్ డీలర్ కు బియ్యం ఇవ్వాల్సి ఉండగా, ప్రతినెలా 50 కిలోల బియ్యం ఎందుకు పట్టుకుని ఇస్తున్నారో.. డీలర్ల సంఘం అధ్యక్షులకే ఎరుక. పట్టణంలోని 23 స్టోర్లకు నెలకు 11.5 క్వింటాళ్ల బియ్యం పట్టుకుని, అధికారులతో పాటు విలేకర్లకు మామూళ్లు ఇవ్వాలంటూ ఆర్ఓ లలో కూడా రాస్తున్న విషయం ఎంతమందికి తెలుసు? ఈ తతంగం వెనుక ఎవరెవరు ఉన్నారు? అధికారులతో పాటు ఇంకెవరికి మామూళ్లు ఇస్తున్నారో ? చెప్పాలని అడిగినా సమాధానం చెప్పడం లేదని పలువురు స్టోర్ డీలర్లు మా దృష్టికి తెచ్చారు. ఈ వ్యవహారం నడిపే వ్యక్తులు, స్టోర్ డీలర్లపై ఆధిపత్యం చెలాయించే వార్డు ఇంచార్జులపై ప్రజాప్రతినిధులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో? వేచి చూడాల్సి ఉంది. అలాగే డబ్బాలు పెట్టి తూకాలు తక్కువ వేస్తున్న స్టోర్ డీలర్ల పై సీఎస్డీటీతో పాటు రెవెన్యూ అధికారులు పర్యవేక్షించి వాస్తవాలను గ్రహించి, రేషన్ కార్డుదారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం. అలాగే రూ.17 లకు ఇవ్వాల్సిన అరకిలో చక్కెరకు చిల్లర లేదంటూ రూ.20 లు తీసుకుంటున్నారనే ఆరోపణలు కూడా లబ్దిదారుల నుండి వెలువడుతున్నాయి. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు చొరవ చూపి, పేదప్రజలకు న్యాయం చేయాలి.



**తూకాల్లో మోసం చేస్తే చర్యలు తీసుకుంటాం:**

**సుదర్శనాచారులు, సీఎస్డీటీ , రాయదుర్గం.**

చౌక ధాన్యపు డిపోల్లో బియ్యం తక్కువ వేస్తున్నట్లు నిర్ధారణ అయితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం. ఒకటికి రెండు సార్లు హెచ్చరించినా తీరు మారకపోతే ఎంతటి వారైనా ఉపేక్షించబోము. అవకతవకలకు పాల్పడిన స్టోర్ డీలర్లపై 6ఎ కేసు నమోదు చేసి డీలర్ బాధ్యత నుండి తొలగిస్తాం. అధికారులు ఎవరూ మామూళ్లు అడగడం లేదు. 50 కిలోల బియ్యం ఎందుకు పట్టకుంటున్నారో విచారించి, చర్యలు తీసుకుంటాం.

## అంతర్ మెడికల్ కళాశాలల యూనివర్సిటీ ఆటల పోటీలకు అనంత మెడికోలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఈనెల 8 నుంచి 15 వరకు విజయవాడలోని పిన్నమనేని సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ కాలేజీ లో జరగనున్న డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ అంతర మెడికల్ కళాశాలల ఆటల పోటీలకు అనంతపురం మెడికల్ కళాశాల మెడికల్ విద్యార్థులు ఎంపికై నేడు పోటీలకు వెళుతున్న సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు వారిని అభినందించి, బాగా ఆట తీరు కనబరిచి మన కళాశాలకు ఉత్తమ పతకాలు తీసుకురావాలని, ఆటలలో గెలుపు ఓటమిలో సహజమని, ఆటలను ఆస్వాదించాలని, ప్రతి ఓటమి విజయానికి పునాదిగా చేసుకుని ఆడాలన్నారు. సమయస్ఫూర్తి, దేహదారుఢ్యం, చురుకుదనం ఆటలలో పాల్గొనే ప్రతి విద్యార్థికి ఉండాలని తెలిపారు. క్రికెట్, వాలీబాల్, ఫుట్బాల్, షటిల్ బ్యాడ్మింటన్, చెస్, క్యారమ్స్, తదితర పోటీలకు మెడికల్ స్టూడెంట్ లు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఆటలలో పాల్గొంటున్న వైద్య విద్యార్థులను వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆర్ ఎం ఓ డాక్టర్ హేమలత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు, ఫిజికల్ డైరెక్టర్ నరసింహ నాయక్ తదితరులు అభినందించారు.

## భద్రాచల శ్రీరాముడిని దర్శించుకున్న మాజీ మంత్రి రఘువీరా



మడకశిర మేజర్ న్యూస్:సిడబ్ల్యుసి సభ్యులు మాజీ మంత్రి ఎన్ రఘువీరారెడ్డి శుక్రవారం రోజు భద్రాచల శ్రీరాముని సన్నిధిలో స్వామి వారిని దర్శించుకుని అనంతరం ఆలయ అర్చకులు స్వామి వారికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజ అర్చన అభిషేక కార్యక్రమల్లో పాల్గొని శ్రీరామచంద్రుని కృపాకటాక్ష దీవెనలు అందుకున్నారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సకల మర్యాదలతో రఘువీరారెడ్డిని సత్కరించడం జరిగినది.

## మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

**– ఎస్వీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్** :మహిళలు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని ఎస్వీ డిగ్రీ,పిజి కళాశాల వైస్ చైర్మన్ సి.చక్ర ధర రెడ్డి సూచించారు. స్థానిక ఎస్వీ డిగ్రీ,పిజి కళాశాలలో శుక్రవారం మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చక్రధర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు చదువుకుంటే పిల్లలను, తన ఇంటిని సక్రమంగా తిద్దుకోగలు గుతారన్నారు. ముఖ్య అతిథిగా గైనకాలజిస్ట్ డా.సి.యల్.ఆర్. దివ్య హాజరై మాట్లాడుతూ స్త్రీలు నేడు అన్నిరంగా ల్లోనూ ముందున్నారని ఈ సంఖ్య మరింత పెరగాలని ఏ రంగంలోనైనా విజయం సాధించాలంటే ముందు ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. అనంతర విద్యార్థులు ఏర్పాటు చేసిన హస్తకళా కృతులను తిలకించి అనంతర వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి. ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి పురుషుడి విజయంవెనుక స్త్రీ ఉంటుందని తన విజయం వెనుక తల్లి, భార్య, కుమార్తె ఉన్నారని వివరించారు. ఈకార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.టి.శ్రీనివాసులు ,ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఏ.శ్రీనాథ్ ,మహిళా సాధికారత విభాగం కో ఆర్డినేటర్ ఎస్. నజ్మాబేగం , అధ్యాపకులు ఎన్.లావణ్య ,పవన కుమారి, ఎస్.రిజ్వానా బేగం,లక్ష్మి రంగమ్మ, నాగలక్ష్మి ,దివ్య,భవ్య,జాహ్నవి,ఎం .రిజ్వానా, ఆశాజ్యోతి,ప్రీతి,నాగ ప్రతిమ, మలిహా, రచేల్ రాజకుమారి,తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో మూడేళ్ల జైలు : జడ్జి కే రాకేష్

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకొని చోరీ కి పాల్పడిన కేసులో నేరం నిరూపితం కావడం తో ముద్దాయికి మూడేళ్ల జైలు శిక్ష విధిస్తూ పుట్టపర్తి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కే రాకేష్ శుక్రవారం తీర్పును వెల్లడించారు ..ధర్మవరం మండలం ఉప్పులేసినపల్లి గ్రామానికి చెందిన భీమనేని అమరనాథ్ నాయుడు. బుక్కపట్నం పోలీసు స్టేషన్ పరిధి లో తాళం వేసిన యిల్లను లక్ష్యంగా చేసుకొని పక్క ప్రణాళిక తో తాళం పగులగొట్టి చోరీ కి పాల్పడ్డారు . చోరీపై క్రైమ్ నంబర్ 128/2020 మరియు క్రైమ్ నంబర్ 196/2020 క్రింద రెండు కేసులను బుక్కపట్నం పోలీసులు భీమనేని అమరనాథ్ నాయుడు పై నమోదు చేశారు. కేసు విచారణ లో ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ రాజేంద్ర ప్రసాద్ వాదనలు వినిపించారు. నేరం రుజువు చేయడం లో పోలీసులు సమగ్రదర్యాప్తు ద్వారా ముద్దాయినేరం చేశారనే బలమైన సాక్ష్యములను కోర్టు ముంగిట నిరూపించడం తో పుట్టపర్తి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కే రాకేష్.రెండు చోరీ కేసుల లోనూ వేర్వేరుగా ముద్దాయి అమరనాథ్ నాయుడు కు మూడేళ్ల జైలు శిక్ష. 500 జరిణామా విధిస్తూ శుక్రవారం తీర్పు వెల్లడించారు. ఒక వేళ జరినామా చెల్లించని పక్షం లో మరో 15 రోజులు అదనంగా జైలు శిక్ష అనుభవించాలని తీర్పు లో వెల్లడి చేసారు కాగా భీమనేని అమర్నాథ్ నాయుడు అక్టోబర్ 25 2021 సంవత్సరం నుండి జ్యుడీషియల్ రిమాండ్ లో కొనసాగుతుండడం విశేషం ..నేరం నిరూపించడం లో బుక్కపట్నం కోర్టు కానిస్టేబుల్స్ పెద్దిరెడ్డి కొండారెడ్డి పనితీరును క్రిమినల్ క్లర్క్ మంజునాథ్ విధి నిర్వహణను ఏపిపి రాజేంద్రప్రసాద్ అభినందించారు.

## సృష్టికి మూలం అమ్మ

**– మహిళలను గౌరవించాలి – లింగ సమానత్వం మన ధ్యేయం**
**– అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రారంభ వేడుకలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : రేపు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తుగా అనంతపురం మెడికల్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఆచార్య ఎస్ మాణిక్యరావు ఆదేశాల మేరకు మహిళ డాక్టర్లు అత్యంత వైభవంగా మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు మాట్లాడుతూ సృష్టికి మూలం అమ్మ అని, అమ్మకి ఉన్నంత ఓపిక ఈ ప్రపంచంలో ఏ ఒక్కరికి ఉండదని, ఎలాంటి కష్టాలు వచ్చినా ఎదుర్కొని పోరాడే తత్వాన్ని మన అమ్మ దగ్గరనుంచి మనం నేర్చుకుంటామని, అదే సహనాన్ని కళాశాలలో, ఆఫీసుల్లో, మరింత ఓర్పుతో పనిచేసి ఆయా కళాశాలకు ఆఫీసులకు మంచి పేరు తీసుకురావడంలో మహిళల పాత్ర గౌరవప్రదమని ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించి, వారితో సంస్కారవంతంగా మెలగాలని, పని ప్రదేశాలలో మహిళల భద్రత కు , గౌరవానికి భంగం కలిగించే వారిని ఉపేక్షించేది లేదని తెలిపారు.ఏ దేశంలో మహిళలు గౌరవించబడతారు ఆ దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. తర్వాత సీనియర్ మహిళా డాక్టర్లు వైస్



ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ బెనెడిక్ట్ కోయిలో , సర్వజన ఆసుపత్రి ఆర్ ఎం ఓ డాక్టర్ హేమలత, సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ సంధ్య, ఇతర సీనియర్ డాక్టర్లు డాక్టర్ సరళ, డాక్టర్ భవాని, డాక్టర్ మంజుల, తదితరులను శాలువా జ్ఞాపకలతో ప్రిన్సిపాల్ సత్కరించారు. కుమారి పరిణీత సాయి, కుమారి ఆదిరెడ్డి హాశ్విత మహాలక్ష్మి ప్రదర్శించిన కూచిపూడి అభినయం ఆకట్టుకుంది. డెర్మటాలజీ డాక్టర్ నిహారిక, పరిణిత సాయి ప్రదర్శించిన లఘు నాటిక మహిళ ఉద్యోగులను కన్నీళ్లు పెట్టించింది. ఆటల పాటలతో డాక్టర్లు ఉల్లాసం గా మహిళ దినోత్సవం జరుపుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్ విజయ కుమారి, డాక్టర్ శ్రావణి, డాక్టర్ సుమన గోపీచంద్, డాక్టర్ నిహారిక, డాక్టర్ పద్మ శ్రావణి, డాక్టర్ శైలజ తదితరులు కార్యక్రమాన్ని నిర్వహించారు.

## శ్రీవారి హుండీ లెక్కింపు



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని శ్రీమద్ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ హుండీ కార్యక్రమాన్ని శుక్రవారం ఆలయ ఈవో వెండి దండి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో లెక్కింపు చేపట్టారు. 47 రోజులు గాను రూ.62,73,741 నగదు, 20 గ్రాముల బంగారం, వెండి 340 గ్రాములు, యూఎస్ఏ డాలర్స్ 55 హుండీ ద్వారా కానుకలు భక్తులు సమర్పించినట్లు జీవో తెలిపారు. హుండీ లెక్కింపు ను పర్యవేక్షణ అధికారి ప్రసాద్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ మేనేజర్ అనంత బాబు ,బ్యాంకు సిబ్బంది, ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న కర్ణాటక మంత్రి కే హెచ్ మునియప్ప



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని శ్రీమద్ ఖాద్రి లక్ష్మీ ఖాద్రి నరసింహ స్వామిని శుక్రవారం మాజీ కేంద్ర మంత్రి, ప్రస్తుత కర్ణాటక పౌరసరఫరాల శాఖ మంత్రి కే హెచ్ మునియప్ప జన్మదినం పట్టణంలోని శ్రీమద్ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దర్శించుకోవడం జరిగింది. ఆయన రాక సందర్భంగా ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో స్వామివారి ప్రత్యేక పూజలు మంత్రి మునియప్ప పాల్గొన్నారు . అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేసి, స్వామి వారి చిత్రపటాన్ని బహు కరించారు. కెహెచ్ మునియప్ప ఇప్పటి వరకు ఏడు సార్లు లోక్సభ సభ్యులుగా ఎన్నిక కావడం జరిగింది. 2004లో కేంద్ర నౌక రవాణా శాఖ మంత్రిగా, 2009లో రైల్వే శాఖ మంత్రిగా పనిచేశారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

## సర్వేలను వేగవంతంగా పూర్తి చేయాలి

**– ఈవోపీఆర్డి వెంకటనాయుడు**



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ప్రభుత్వం నిర్దేశించిన అన్ని సర్వేల ను గ్రామ పంచాయితీల్లో ఉద్యోగులు వేగం పెంచి పూర్తి చేయాలని ఈవోపీ ఆర్డీఇ వెంకటనాయుడు సూచించారు. శుక్రవారం ఆయన అనంతపురము రూరల్ మండలం కక్కలపల్లి పంచాయితీ కార్యాలయంలో ఈవోపీర్డి వెంకటనాయుడు స్థానిక పంచాయితీ కార్యదర్శి యూ.హిదయతుల్లా, సచివాలయ ఉద్యోగులతో సమావేశం నిర్వహించి సర్వేలు వివరాలను అడిగి తెలుసుకున్నారు.పన్నులు వసూళ్లు, సర్వేలు ఉద్యోగులు నిర్లక్ష్యం వహించొద్దని, సకాలంలో పూర్తి చేసి కక్కలపల్లి పంచాయితీని ముందంజలో నిలపాలని ఆయన సూచించారు. ఉన్నతాధికారులు కూడా పంచాయితీల వారిగా సర్వే వివరాలను అడుగుతున్నారని, త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

## ఐరావత వాహనంపై దర్శనమిచ్చిన చంద్రమౌళీశ్వరుడు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలో గవి మఠం బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నా యి. శుక్రవారం నాలుగవ రోజు ఉత్సవాల్లో భాగంగా రాత్రి చంద్రమౌళీశ్వరుడు ఐరావత వాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని అర్చకులు విరూపాక్షయ్య ఉదయాన్నే గవి సిద్దేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు జరిపారు. రాత్రి 8 గంటలకు చంద్రమౌళీశ్వర స్వామి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గవి మఠం పీఠాధిపతులు శ్రీ చెన్న బసవ రాజేంద్ర స్వాముల ఆదేశాల మేరకు సహాయ కమిషనర్ రాణి పర్యవేక్షణలో ఉత్సవ విగ్రహాన్ని మంగళ వాయిద్యాలు నడుమ ఊరేగింపుగా ఐరావత వాహనం వద్దకు తీసుకెళ్లారు. తదుపరి స్వామి వారిని ఐరావత వాహనం పై కొలువు దీర్చి విశిష్ట పూజలు చేశారు. గవి మఠం ప్రాంగణం నుంచి ఎదురు బసవన్న గుడి వరకు స్వామివారిని ఊరేగించారు. ఐరావత వాహనంపై ఊరేగుతున్న చంద్రమౌళీశ్వర స్వామిని భక్తులు దర్శించుకుని తరించారు. ఊరేగింపులో గవి గజలక్ష్మి ( ఏనుగు ) ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వాహనోత్సవాన్ని తిరిగి గవి మఠం ప్రాంగణానికి చేర్చారు. ఉరవకొండ ఎస్సై జనార్ధన్ నాయుడు వాహనోత్సవములో ఎలాంటి ఘటనలు లేకుండా తన సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మఠం ఏజెంట్ రాజన్న గౌడ్, వీరశైవ సంక్షేమ సమాజం ప్రతినిధులు నాగన్న గౌడ్, నిరంజన్ గౌడ్, ఆమిద్యాల యోగేష్, మోపిడి చంద్ర, చీకలు గురికి బొజ్జప్ప, ఎంపీ మల్లికార్జున, పాలాక్షి, నీలకంఠ, గవి మఠం సిబ్బంది గోపాలకృష్ణ, నారాయణస్వామి, రఘు, వెంకటేశులు, కరిబసి, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** స్థానిక అర్బన్ కాలనీ నందు గల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో సీడీపీఓ జి శాంతలక్ష్మి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా షిర్డీ సాయి ట్రస్ట్ నిర్వాహకురాలు శిల్ప అనుపాటి, పెనుకొండ ఎమ్మార్వో శ్రీధర్, ఎంపీడీవో నరేష్ క్రిష్ణా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిల్పా అనుపాటి మాట్లాడుతూ ప్రతి మహిళా తన కుటుంబ నిర్వహణలో అది పరాశక్తి అని తన యొక్క శక్తి ని సక్రమంగా వినియోగించుకున్నటైతే మహిళలు సాధించలేనిది ఏమి లేదని, తెలిపారు. అంగన్వాడీ లకు ఎలాంటి సమస్య వున్నా తాను ఒక అక్కగా, చెల్లి గా ముందు వుంటానని తెలిపారు. ఎమ్మార్వో శ్రీధర్ మాట్లాడుతూ మహిళలు వున్న అవకాశాలను ఉపయోగించుకుని అన్ని రంగాలలో ఇంకా అభివృద్ధిని సాదించాలని ఆకాక్షించారు. ఎంపీడీవో మాట్లాడుతూ అంగన్వాడీ అంగన్వాడీ కి వచ్చే పిల్లలను, యుక్త వయసు బాలికలను సరైన మంచి మార్గంలో అవగాహన కల్పించి తయారు చేసినట్లయితే రాబోయే తరం విలువలతో కూడిన సమాజం తయారు అవుతుంది అని తెలిపారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పెనుకొండ తరపున షిర్డీ సాయి ట్రస్ట్



నిర్వాహకురాలు శిల్పా అనుపాటి సమాజంలో చేస్తున్న సేవలకు గాను అంగన్వాడీలు దుశ్శాలువతో సన్మానం చేయడమైనది. అలాగే అంగన్వాడీ కార్యకర్తలను సిడిపిఓ దుశ్శలువతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు సుజాత, అనురాధ, పుష్ప, ఎర్రమ్మ మరియు టైపిస్ట్ శివకుమార్, బీపీసీ లక్ష్మీనారాయణ పెనుకొండ మరియు రొద్దం మండలాల అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో జీవించాలి

**- రూరల్ ఎస్సై శ్రీనివాసులు**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రూరల్ పరిధిలోని అన్ని గ్రామాలలో గల ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో చట్టపరంగా జీవించాలని రూరల్ ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మండల పరిధిలోని కణంపల్లి, గోట్లూరు గ్రామంలో గ్రామ సభను ఏర్పాటు చేశారు. అనంతరం రూరల్ ఎస్సై మాట్లాడుతూ గొడవలకు దూరంగా ఉండాలని, అసాంఘిక కార్యకలాపాలకు కూడా దూరంగా ఉండాలని, మద్యానికి బానిస కాకూడదని, ఫ్యాక్షన్ జోలికి పోరాదని తెలిపారు. అదేకాకుండా సైబర్ క్రైమ్, మహిళలపై జరిగే నేరాల పైన కూడా అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. గ్రామాల్లో ఏదైనా సమస్య ఉంటే సచివాలయంలోని మహిళా పోలీసులకు ఫిర్యాదు చేయాలని, తదుపరి పోలీస్ స్టేషన్ నుంచి సమాచారం అందుకొని సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో అనవసరంగా గొడవలు సృష్టించిన, ప్రోత్సహించినా కూడా కఠిన చర్యలతో పాటు కేసులు కూడా నమోదు చేస్తామని తెలిపారు. అంతేకాకుండా నూతన వాహన చట్టం యొక్క వివరాలను కూడా తెలియజేయడం జరిగిందని తెలిపారు. మైనర్



బాలికలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వరాదని, అలా ఇచ్చినచో జరిమానా, కేసులు కూడా నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. మైనర్లు వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలుపుతూ ఇటీవల జరిగిన ప్రమాదాలు గూర్చి వివరించడం జరిగిందని తెలిపారు. కుటుంబ సమస్యగాని, గ్రామ సమస్య గాని శాంతియుతంగా చర్చించినప్పుడే పరిష్కారం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గుక్కెడు నీళ్లు రాక సంవత్సరమైంది కమిషనర్ సార్..

**నీటి సమస్య తీర్చండి - మహిళలు**

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ నగర పంచాయతీ పరిధిలో 2వ వార్డు తిమ్మాపురం ఇందిరమ్మ కాలనీ దాదాపుగా 250 కుటుంబాలు ఉన్నాయి. ఈ కాలనీలో అందరూ కూడా రోజువారి కూలి చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారు. అయితే తాగునీళ్లు రాక సంవత్సరమైంది. నీళ్లు రాకపోవడంతో వాటర్ ట్యాంకు ద్వారా 600 రూపాయలు పెట్టి కొనుగోలు చేసే పరిస్థితి ఉంది. అనేకమార్లు ప్రతి అధికారికి విన్నవించడం జరిగినా కూడా సమస్య పరిష్కారం కాలేదు. ఈ సంధర్భంగా శుక్రవారం సిఐటియు



నాయకులు ఆధ్వర్యంలో పెనుకొండ నగర పంచాయతీ కమిషనర్ సతీష్ కుమార్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ నేటి నుండి తాగునీరు వాటర్ ట్యాంకు ద్వారా సరఫరా చేస్తామని ఒక వారంలో తాగునీటి సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు హరి, సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్, తిమ్మాపురం ఇందిరమ్మ కాలనీ వాసులు రేష్మ, సుజాత, షా బీనమ్మ, మంజు, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా, అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ మెప్మా ఆధ్వర్యంలో టు కే రన్ ను జెండా ఊపి ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ డిఇ రమేష్ కుమార్ అనంతరం ఉత్సాహంగా ఉల్లాసంగా టూకె రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మానవహారంగా ఏర్పడి మహిళల రక్షణకై నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి మహేష్, మున్సిపల్ కమిషనర్ సంగం శ్రీనివాసులు, సిడిపిఓ శాంతి, టూ టౌన్ సిఐ కరీం భాష, స్థానిక ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ,





మున్సిపల్ కౌన్సిలర్లు సతీష్ కుమార్, రాఘవేంద్ర మంజుల, సునీత రెడ్డి, నాగమణి, రాష్ట్ర కురవ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ బేవనహల్లి ఆనంద్ కుమార్, వెంకటలక్ష్మి విజయలక్ష్మి ఐసిడిఎస్, మెప్మా సిబ్బంది, బీసీ సంఘం నాయకులు దుర్గా నవీన్ అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**రొద్ధం, మేజర్ న్యూస్ :** మండలంలోని సానిపల్లి ఎంపీయూపీ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ప్రధాన ఉపాధ్యాయుడు నారాయణ స్వామి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద గువలపల్లి జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల పనిచేస్తున్న జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలు సరస్వతమ్మ, మరియు, జయమ్మ, లక్ష్మీనరసమ్మ, అమృత, ఎండిఎం ఏజెన్సీ నంజుండమ్మ, ఆయా లక్ష్మీ దేవమ్మ లను ఘనంగా సన్మానించారు. అనంతరం చైర్మన్ శ్రీనివాసులు విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణా నాయక్, మోహన్ రెడ్డి, లక్ష్మీ నారాయణప్ప, సత్యమయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.



## రబీ 2024-25 ఈ క్రాప్ పై జాయింట్ కలెక్టర్ తనిఖీ

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలం తిప్పారాజుపల్లి గ్రామాలలో రబీ 2024-25 ఈ క్రాప్ (పంట నమోదు) మీద జాయింట్ కలెక్టర్ వారు తనిఖీ చేయడం జరిగినది. ఈ తనిఖీలలో భాగంగా తిప్పారాజుపల్లి గ్రామంలో డి నరసింహ రెడ్డి, ఖాతా నెం:1422, సర్వే నెం.558 లో వేసిన వరి పంట వివరాలను తనిఖీ చేయడం జరిగినది. అలానే జాయింట్ కలెక్టర్ ఈ - క్రాప్ బుకింగ్ విధానం మరియు పంట దిగుబడి వివరాలు రైతును అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యవేక్షణలో భాగంగా హిందూపురం ఏడిఏ అల్తాఫ్ అలీ ఖాన్, గోరంట్ల తహశీల్దార్ మారుతి, మండల వ్యవసాయ అధికారి శ్రీ వంశీ కృష్ణ, ఆర్ ఎస్ కె సహాయకులు, వీఆర్వోలు, సర్వేయర్స్, రైతులు పాల్గొన్నారు.



## ఆరోగ్య భద్రత కోసం

## చర్యలు తీసుకుంటున్న కేంద్ర ప్రభుత్వం

**నార్పల,మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎన్సీడీసీడీ 3.0 సర్వే నవంబర్ 14న ప్రారంభమైనట్లు వైద్య సిబ్బంది తెలియజేశారు. ఈ సర్వే ద్వారా ప్రజల ఆరోగ్య పరిస్థితిని అంచనా వేసి, అనేక ప్రాణాంతక వ్యాధులను గుర్తించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఈ సర్వేలో రక్తపోటు, షుగర్,గుండె సమస్యలు, ఊపిరితిత్తుల వ్యాధులు,కిడ్నీ సంబంధిత సమస్యలు, క్షయ,కుష్టు,లెప్రసీ, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్,నోటి క్యాన్సర్ లక్షణాలను గుర్తిస్తారని తెలిపారు. ఈ సర్వే పూర్తయిన తర్వాత "ఆయుష్మాన్ భారత్" కార్డు మంజూరు చేయబడుతుంది. ఈ కార్డు ద్వారా ఒక్కొక్కరికి రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యం అందించబడుతుంది. ప్రతి ఒక్కరూ ఈ సర్వేలో పాల్గొని తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవాలి. కేంద్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు.



## ఆర్డిటి ఆధ్వర్యంలో

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** తాడిపత్రి పట్టణంలో ఆర్డిటి ఆధ్వర్యంలో శుక్రవారం మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి సాయి చైతన్య స్కూల్, నారాయణ హై స్కూల్, సాయి తేజ స్కూల్ బాలికలతో కలసి సమాజంలో మహిళ ప్రాధాన్యత పై నినాదాలు చేస్తూ భారీ ర్యాలీగా అశోక్ పిల్లర్ సర్కిల్ వరకు చేరుకున్నారు. ఇక్కడ మానవహారం ఏర్పాటు చేశారు. అనంతరం ఆటలు పోటీల్లో పాల్గొన్న బాలికలకు బహుమతులు ప్రధానం చేసినట్లు ఆర్డిటి కోచ్ భార్గవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం నుండి చౌడేశ్వరి, మరియు విజయభాస్కర్, నల్లపరెడ్డి, ప్రిన్సిపాల్ లక్ష్మీనరసింహ, అమర్నాథ్, పీఈటీలు శివ ప్రసాద్, దాదా ఖలందర్, అబ్రహం ఆర్డిటి సి. ఓ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మోద పంచాయతీ కార్యాలయం బయట గ్రామాల్లో పగటి దీపాలు




పరిగి మేజర్ న్యూస్: రాత్రి సమయంలో వెలిగిన వెలగకపోయినా పగలు మాత్రం వెలుగులు చిమ్ముతున్నాయి పరిగి మండలం మోద పంచాయితీ సచివాలయం బయట మోద గోరవనహల్లి గ్రామాల్లో విద్యుత్ దీపాలు పగలు వెలుగుతున్న దీపాలు చిత్రంలో చూడొచ్చు. విద్యుత్ వృధా అవుతున్న తీరు చూస్తే అధికారులు సర్పంచ్ భర్త పూర్తిగా మొద్దు నిద్రలో ఉన్నట్టు స్పష్టంగా కనిపిస్తుంది. కార్యాలయానికి వచ్చామా కూర్చున్నామా భోజనం చేశామా వెళ్ళిపోయామ అనే విధంగా ఉంది పరిస్థితి. పంచాయతీ వ్యాప్తంగా పారిశుద్ధ్యం క్షీణిస్తుంది మురుగునీరు స్తంభించే పోవడం ఎక్కడబడితే అక్కడ చెత్త పేరుకుపోవడంతో పంచాయతీ వ్యాప్తంగా దోమలు స్థావరాలుగా మారుతున్నాయి.సాయంత్రం 4 గంటల తరువాత ప్రజలపై దోమలు దండయాత్ర చేస్తున్నాయని స్థానికులు అంటున్నారు క్షేత్రస్థాయిలో దోమల నివారణ చర్యలు చేపట్టకపోవడంతో ప్రజలకు అవస్థలు తప్పడం లేదు ఇది మోద గోరవనహల్లి పుట్టగుర్లపల్లి ప్రజల పరిస్థితి సర్పంచ్ సెక్రటరీ ఇద్దరు నిర్లక్ష్యం వల్ల అభివృద్ధివైపు గాక రోగాల బారిన గ్రామాలు కొనసాగుతున్నాయి.

## టైలరింగ్ శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోండి

గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండల ప్రజా పరిషత్ పరిధిలో బిసి, ఈ బీసీ, కమ్మ, రెడ్డి, క్షత్రియ, వైశ్య, బ్రాహ్మ ణ, కాపు, బలిజ కులాలకు చెందిన అర్హత కలిగిన మహిళలు టైలరింగ్ శిక్షణ కొరకు దరఖాస్తు చేసుకోవాలని శుక్రవారం ఎంపీడీవో వెంకటరమణా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక టైలరింగ్ శిక్షణ కొరకు ఆయా సచివాలయం పరిధిలో సంక్షేమ సహాయకుల ద్వారా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

## పదోన్నతి పొందిన ఏఎస్ఐకి ఘనంగా సత్కారం



తలుపుల, మేజర్ న్యూస్: తలుపుల పోలీస్ స్టేషన్ పరిధిలో జమేదార్ గా విధులు నిర్వహిస్తున్న గుర్రప్ప కు ఏఎస్ఐ ప్రమోషన్ రావడంతో (డి హెచ్ పి ఎస్) దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి అంజన్న బాబు, సిపిఐ మండల కార్యదర్శి జగిలి ఈశ్వర్, ఎల్వి రమణ, స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఘనంగా పూలమాల లతో సన్మానించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా ఫిర్యాదులపై వారు స్పందిస్తానని తీరు అమోఘమని నాయకులు కొనియాడారు.

## నవోదయం - 2 కార్యక్రమం



గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాల యం నందు శుక్రవారం తహశీల్దార్ బాబురావు ఆధ్వ ర్యంలో నవోదయం 2.0 కార్యక్రమం పై సమావేశం నిర్వహించారు. నాటు సారా నిర్మూలన, నాటు సారా రహిత సమాజం నిర్మాణం కొరకు తీసుకోవాల్సిన చర్యలు, ప్రణాళిక ఏర్పాటు గురించి ఎంపిడివో వెంకట్రామిరెడ్డి ,పోలీస్ శాఖ,అబ్కారీ శాఖ , రెవెన్యూ శాఖ అధికారుల ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. మండలంలో ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులు సూచిం చారు. ఎక్కడైనా సారా తయారవుతున్నట్లు తెలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సమావేశంలో అధికారులు పేర్కొన్నారు.

## అంగన్వాడీలకు నాణ్యతలేని కోడిగుడ్ల సరఫరాపై పీడికి వినతి



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : సత్యసాయి జిల్లా పరిధిలో పలు ప్రాంతాల్లో అంగన్వాడి , ప్రభుత్వ పాఠశాలలో పోషక ఆహారాలలో ఒకటైన కోడిగుడ్లను నాణ్యత లేని వాటిని సరఫరా చేస్తున్నారని జై భీమ్రావు భారత్ పార్టీ శ్రీ సత్య సాయి జిల్లా పిడి వరలక్ష్మికి శుక్రవారం వినతిపత్రం ఈ సందర్భంగాశ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు ఊటుకూరు నాగరాజు మాట్లాడుతూ గత కొన్ని నెలల నుంచి హనుమాన్ ట్రేడర్స్ ఆధ్వర్యంలో పుట్టపర్తి, పెనుగొండ, ధర్మవరం ,కదిరి, అంగన్వాడీలకు, ప్రభుత్వ పాఠశాలలో నాన్న తెలియని కోడిగుడ్లను పంపిణీ చేస్తున్నారని, వాటి ప్రమాణాలను సరిచూసి విషయంలో అంగన్వాడి సూపర్వైజర్లు సిడిపివోలు పర్యవేక్షణ చేయాలని తెలిపారు.పేద పిల్లలకి పౌష్టిక ఆహారం అందించాలనే ధ్యేయం తో ప్రభుత్వం పని చేస్తుంటే హనుమాన్ ట్రేడర్స్ వాళ్లు అక్రమ సంపాదన కోసం పసిపిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతూ ఉన్నారని సొంత స్వలాభాల కోసం పాటుపడుతున్నారని వెంటనే హనుమాన్ ట్రేడర్స్ కాంట్రాక్టర్ ను రద్దు చేసి వాళ్లపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు ఊటుకూరు నాగరాజు ,పరిగి ఎమ్మార్పీఎస్ రమేష్ డిమాండ్ చేశారు.

# ఈ క్రాప్, రీ సర్వేను పరిశీలించిన జాయింట్ కలెక్టర్



చిలమత్తూరు, మేజర్ న్యూస్: మండలం లోని దెమ కేతేపల్లి, మొరస లపల్లి, సోమగట్ట గ్రామాల్లో రబీ 2024-25 ఈ క్రాప్, (పంట నమోదు), కానుగమాకులపల్లిలో జరుగుతున్న రీసర్వే ను జిల్లా జాయింట్ కలెక్టర్ శుక్రవారం అభిషేక్ కుమార్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా దెమకేతేపల్లి గ్రామంలో రైతు అంజినప్ప ఖాతా నెం: 518, సర్వే నెం.2405 లో వేసిన వరి పంట వివరాలను తనిఖీ చేయడం జరిగింది. తర్వాత మొరసలపల్లి గ్రామంలో శ్రీ శ్రీనివాస రెడ్డి, ఖాతా నెం: 392, సర్వే నెం.259-4 లో వేసిన ఉల్లి పంట వివరాలు, సోమగట్ట గ్రామంలో శ్రీ వెంకట రెడ్డి, ఖాతా నెం: 566, సర్వే నెం.46-1 లో వేసిన మొక్క జొన్న పంట వివరాలను తనిఖీ చేశారు. పై రైతులతో ఈ - క్రాప్ బుకింగ్ విధానం, పంట దిగుబడి వివరాలు అడిగి తెలుసుకు న్నారు. అలాగే చిలమత్తూరు మండలం కానుగమాకులపల్లిలో జరుగుతున్న రీసర్వే కార్యక్రమమును తనిఖీ చేసి రైతుల సమస్యలని అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎటువంటి సమస్యలు రాకుండా రీసర్వే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యవేక్షణ లో భాగంగా హిందూపురం ఏ డి ఏ అల్తాఫ్ అలీ ఖాన్, చిలమత్తూరు తహశీల్దార్ వెంకటేష్, మండల వ్యవసాయ అధికారి వంశీ కృష్ణ, మండల సర్వేయర్ కోదండపాణి, వీఆర్వోలు, గ్రామ సర్వేయర్ లు , రైతులు పాల్గొన్నారు.

## మానవాళి భవిత రోబోటిక్ తోనే..




ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : భవిష్యత్తులో మానవాళికి అవసరమైన, విద్య, వైద్య, వ్యవసాయ, పారిశ్రామిక, రవాణా, రక్షణ వంటి అన్ని రంగాల్లో రోబోటిక్ లకు అత్యంత ప్రాధాన్యత ప్రాముఖ్యత కలిగి ఉంటాయి. మానవాళి భవిత రోబోట్ చేతుల్లోనే అని స్థానిక పి వి ఎస్ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన రోబోటిక్స్ డే కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పివి నాయుడు పేర్కొన్నారు. నేటి సమాజంలో మానవుల నూతన ఆవిష్కరణ అయిన రోబోటిక్స్ ద్వారానే భవిష్యత్తులో మానవాళి మనుగడ కొనసాగుతోంది. అన్నారు, ప్రమాద భరిత రంగాలలోనూ, సునిశిత నైపుణ్యం కలిగినటువంటి శస్త్ర చికిత్సలు, వైద్య సేవలు, దేశ రక్షణ, గ్రహాంతర పరిశోధన, విద్యాబోధన పలు సేవలు అంటే విభాగాలలో రోబోలు ప్రముఖ ప్రాధాన్యత కలిగి ఉన్నాయని, ఏఐ , రోబోటిక్ అనుసంధానంతో భవిష్యత్తులో మానవా ళికి మరిన్ని మేలైన మెరుగైన సేవలు, ఆవిష్క రణలు అందుబా టులోకి వస్తాయ న్నారు. భవిష్యత్తులో ఎంతో ప్రాధాన్యత కలిగిన వంటి రోబోల పనితీరు, తయారీ, పై విద్యార్థులకు అవగాహన ఆసక్తి పెంపొందించుకోవాలని, వారు భవిష్యత్తులో అత్యంత ఆధునిక రోబో ల తయారీలో భాగస్వాములు కావాలన్నారు. మానవ జీవన గతి మార్చిన ఆధునిక ఆవిష్కరణ రోబోటిక్స్ అన్నారు. ఉపాధ్యాయుల సహాయ సహకారాలు సూచనలతో పాఠశాల విద్యార్థులు రూపొందిం చిన నమూనాలు కార్యక్రమానికి హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులను, ప్రజలను ఆకర్షించాయి. విద్యార్థుల ప్రతిభను పలువురు ప్రశంసిం చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం..

**- హాజరైన ట్రైనీ డిఎస్పి పావని., సిడిపిఓ అధికారిని నాగమల్లేశ్వరి, ప్రధానోపాధ్యాయురాలు శకుంతల**

మడకశిర, మేజర్ న్యూస్ : స్థానిక పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ట్రైని డిఎస్పి పావని, సిడిపిఓ అధికారిని నాగమల్లేశ్వరి హాజరయ్యారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నేటి సమాజంలో అమ్మాయిలు చాలా జాగ్రత్తగా ఉండాలని, అదేవిధంగా ఎటువంటి క్లిష్ట సమస్యనైనా దీటుగా ఎదుర్కోవాలని విద్యార్థినిలకు వారు సూచించారు. మహిళలకు, బాలికలకు ఏ సమస్య వచ్చినా పోలీసులు దృష్టికి తీసుకురావాల న్నారు. అమ్మాయిలు చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేసుకోవద్దని, బాగా చదువుకొని బంగారు భవిష్యత్తు నిర్మించుకోవాలన్నారు. మహిళలు, అమ్మాయిల పట్ల ఎవరైనా ర్యాగింగ్ కి పాల్పడితే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని వారు విద్యార్థినిలకు సూచించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఈరేష్ మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో ప్రతి ప్రాంతంలోనూ మహిళా పోలీస్ స్టేషన్లు, దిశ పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేసి మహిళలకు భద్రత కల్పించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని అదేవిధంగా మహిళలకు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలన్నారు. ప్రస్తుతం ఉన్న మహిళా చట్టాలను పటిష్టంగా అమలు చేసి, మహిళలకు భద్రత కల్పించాలన్నారు.. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శకుంతల, ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీనివాస్, వంశీ వెంకటేష్, ఉపాధ్యాయు రాలు రామాంజినమ్మ నాగలక్ష్మి, విద్యార్థినిలు పాల్గొన్నారు.



## పేద ప్రజలకు అండగా ఆర్డీటి



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండల పరిధి లోని లోలూరు గ్రామం లో ఆర్డిటి సహకారంతో నూత నంగా నిర్మించిన20 గృహాలను స్పెయిన్ దేశస్తులు ప్రారంభిం చినట్లు రీజనల్ డైరెక్టర్ లక్ష్మణరావు,ఎ టిఎల్ సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబంలో భార్య,భర్తలు ఇద్దరు సమానమేనని మహిళలను అందరు గౌరవించాలని తెలిపారు. ఆర్డీటీ సంస్థ పేద ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. నేటి పొదుపు రేపటి అవసరాలకు ఉపయోగపడుతుందనీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, అమరనాథ్ రెడ్డి,వన్నూరు స్వామి, కృష్ణారెడ్డి, జ్యోతి, స్వర్ణలత,పలువురు లబ్దిదారులు పాల్గొన్నారు.

## అరుణాచలం గిరి ప్రదర్శనకు ప్రత్యేక బస్సులు



కదిరి, మేజర్ న్యూస్ :తమిళనాడు రాష్ట్రంలో అరుణాచలం నందు ఈ నెల 13న పౌర్ణమి సందర్భంగా జరగబోవు గిరి ప్రదర్శన లో పాల్గొనేందుకు భక్తుల కోరిక మేరకు ఈ నెల 13న ఉదయం 10 నిమిషాలకు కదిరి డిపో నుండి అరుణాచలం కు సూపర్ లగ్జరీ బస్సు ఏర్పాటు చేస్తున్నట్లు కదిరి డిపో మేనేజర్ తెలిపారు. ఈ బస్సు లు మొదట గోల్డెన్ టెంపుల్ ను దర్శించుకుని అరుణాచలం కు బయలుదేరుతున్న ట్లు వివరించారు. తనకల్లు, నల్లచెరువు, ములకలచెరువు, అంగళ్లులలో బోర్డింగ్ పాయింట్ సౌక ర్యం కల్పించినట్లు డిఎం తెలిపారు. గ్రామాలకు చెందిన 30- 40 భక్తులు ఏకమై స్వామివారి దర్శనానికి వెళ్లాలనుకొని తమ దృష్టికి తీసుకువస్తే వారి గ్రామానికి బస్సులు పంపడం జరుగు తుందని డిపో మేనేజర్ పేర్కొన్నారు. ఒక్కొక్కరికి సూపర్ లగ్జరీ బస్సు లో చార్జీలు 1140 అని టోల్గేట్ , రిజర్వేషన్ తో కలిపి తెలిపారు. ఆన్లైన్ ద్వారా టికెట్ పొందవచ్చని వివ రించారు. వివరాలకు 9959225892, 9052537054లకు సంప్రదించవచ్చు అన్నారు.

# ప్రజలకు మంచి సేవలు అందించండి..

## – రాయలసీమ రీజియన్ ఇన్చార్జి హెూంగార్డ్స్ కమాండెంట్ యమ్.మహేష్ కుమార్

**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:** పోలీసు విధుల్లో నైపుణ్యాలు మెరుగు పరుచుకుని ప్రజలకు మంచి సేవలు అందించాలని రాయలసీమ రీజియన్ ఇన్చార్జి హెూంగార్డ్స్ కమాండెంట్ ఎం.మహేష్ కుమార్ పిలుపునిచ్చారు స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో జిల్లా ఎస్పీ వి రత్న ఆదేశాల మేరకు జిల్లాలోని హెూంగార్డ్స్ శుక్రవారం పరేడ్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో కమాండెంట్ ముఖ్య అతిథిగా పాల్గొని పరేడ్ తనిఖీ చేశారు. అనంతరం హెూం గార్డ్స్ ను ఉద్దేశించి మాట్లాడారు. ఉద్యోగంలో చేరే ముందు శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఎప్పుడూ గుర్తు చేసుకుంటూ ఉండాలని, హెూంగార్డ్స్ ల దైనం దిన విధులు సవాళ్లతో కూడుకున్నవేనన్నారు. ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు ఆరోగ్యాంగా ఉన్నపుడే సమర్ధవంతంగా విధులు నిర్వర్తించడానికి వీలవుతుందన్నారు.. విధుల్లో నైపుణ్యాన్ని బాగా మెరుగుపరుచుకోవాలని, పలు మెళకువలు సూచించారు. అదేవిధంగా ప్రయాణాల లో జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికీ డ్రైవింగ్



లైసెన్స్ కలిగి ఉండాలని, ఇన్సూరెన్స్ లు రెన్యువల్ అవుతున్నాయా లేదా చూసుకొంటూ ఉండాలని, ఏదైనా సమస్య వస్తే సబ్ డివిజన్ ఇంచార్జీ ల ద్వారా పరిష్కారం పొందాలని, లేదా ఆర్ఐ కి సమస్యను తెలియజేసి పరిష్కరించుకోవాలన్నారు విధులు మరింత సమర్థవంతంగా ఎలా నిర్వహించవచ్చో దిశానిర్దేశం చేశారు. అనంతరం విధి నిర్వహణలో మంచి ప్రతిభ కనబరిచిన హెూంగార్డు లకు ప్రశంస పత్రాలు అందజేశారు. అనంతరం హెూంగార్డుల సమస్యలు, సాదక బాధకాలు తెలు సుకున్నారు. ఎస్పీ వి రత్న దృష్టికి తీసికెళ్లి సమస్య లకు పరిష్కారం చూపుతామన్నారు. కార్యక్రమంలో ఎఆర్ డి.ఎస్.పి శ్రీనివాసులు, ఆర్ ఐ లు మహేష్ ,వలి, ఆర్ ఎస్ ఐ వీరన్న ,ప్రదీప్ సింగ్, హెూంగార్డు సిబ్బంది పాల్గొన్నారు.

# 12న అనంతలో వైసీపీ 'ఫీజు పోరు'కు తరలిరండి

## – నగరంలో జెడ్పీ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ – వైసీపీ జిల్లా అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఉన్నత విద్యను అభ్యసించే పేద విద్యార్థుల పట్ల ప్రభుత్వం కక్షకట్టిందని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. ఫీజురీయింబర్స్ మెంట్ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12వ తేదీన 'ఫీజు పోరు' నిర్వహించనున్నట్లు చెప్పారు. శుక్రవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ నేతలతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అనంత మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు అవుతోందన్నారు. చంద్రబాబు మాటలు కోటలు దాటుతున్నా కాళ్లు మాత్రం గడపదాటని విధంగా ఉందన్నారు. ఎన్నికలకు ముందు అనేక హామీలు ఇచ్చారని, తీరా అధికారంలోకి వచ్చాక ఒక్క హామీని కూడా పూర్తి స్థాయిలో అమలు చేయలేదని మండిపడ్డారు. ఉద్యోగాల కల్పన లేదని, యువతకు రూ. 3 వేల నిరుద్యోగ భృతి ఊసే లేదన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూడా నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో విద్యారంగంలో అనేక విప్లవాత్మక మార్పులు తెచ్చామని, కానీ నేడు విద్యారంగం తిరోగమనంలో పయనిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయకపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆర్థికంగా



ఇబ్బందులు పడుతున్నారన్నారు. సుమారు రూ.3200 కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయని, ఈ విషయాన్ని అనేక సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదన్నారు. ఓ వైపు ఆత్మహత్యలు సైతం జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా ప్రభుత్వంలో చలనం రాకపోవడంతో ఈనెల 12వ తేదీన వైఎస్ఆర్‌సీపీ ఫీజుపోరును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 12వ తేదీ ఉదయం 10 గంటలకు అనంతపురంలోని జెడ్పీ కార్యాలయం వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహం నుంచి ర్యాలీగా కలెక్టరేకట్‌కు వెళ్లి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయనున్నట్లు చెప్పారు. అదే రోజు వైసీపీ ఆవిర్భావ దినోత్సవం కూడా జెడ్పీ కార్యాలయం వద్ద నిర్వహిస్తామన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల సమన్వయకర్తలు పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుని విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఫీజుపోరుకు సమాయత్తం చేయాలని అనంత వెంకటరామిరెడ్డి కోరారు.

### హంద్రీనీవా వెడల్పుతోనే రాయలసీమకు ప్రయోజనం

హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులు నిలిపివేసి... కాలువ వెడల్పుతోనే రాయలసీమకు ప్రయోజనం చేకూరుతుందని అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం హంద్రీనీవా లైనింగ్ కోసం వెచ్చిస్తున్న నిధులతోనే వెడల్పు చేయాలన్నారు. ప్రస్తుతం హంద్రీనీవా నుంచి వస్తున్న నీళ్లను కూడా సరిగా వాడుకోలేకపోతున్నామని, డిస్ట్రిబ్యూటరీలు పూర్తి చేయండి. ఆయకట్టును స్థిరీకరించండి. హంద్రీనీవా వెడల్పు, లైనింగ్ విషయంలో ఈఎన్‌సీ, ఇంజనీరింగ్ అధికారులకు వాస్తవాలన్నీ తెలుసు. వాళ్లు సీఎం చంద్రబాబుకు ఎందుకు చెప్పలేకపోతున్నారు? ఒక వేళ చెప్పినా అయన పట్టించుకోవడం లేదా?.. ఇప్పటికైనా హంద్రీనీవాను 10 వేల క్యూసెక్కులకు వెడల్పు చేసి లైనింగ్ విషయంలో పునరాలోచన చేయాలని కోరుతున్నా" అని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బీసీ రమేష్‌గౌడ్, జిల్లా నాయకులు ఆలమూరు శ్రీనివాసరెడ్డి, మైనారిటీ నాయకులు గౌస్ బేగ్, చింతకుంటమధు, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, ఎస్సీ సెల్ నాయకులు కుళ్లాయిస్వామి పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ హాస్టల్లో మౌలిక వసతులు కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి..

## – పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి నియోజకవర్గం లో ఉన్న బీసీ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు చాలా చోట్ల మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాటికి ప్రభుత్వం తగిన నిధులు కేటాయించి వారిని ఆదుకోవాల్సిన అవసరం పై ఎంతైనా ఉందని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గ బీసీ వసతి గృహాల్లో నెలకొన్న మౌలిక వసతుల కల్పన పై ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలో హాస్టల్స్ ఉన్నాయి. ఇందులో అయిదు హాస్టళ్లకు ప్రభుత్వ భవనాలు లేవన్నారు. అందులో ఏడు హాస్టల్స్ కు ప్రహరీ గోడలు లేవని 12 హాస్టల్స్ లో విద్యార్థులకు ఆర్ ఓ ప్లాంట్స్ లేవని మరికొన్ని హాస్టల్స్లో మరుగుదొడ్డి సమస్య విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని వీటికి తక్షణం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సభ ద్వారా సంబంధిత మంత్రి సవితాను కోరారు. అదేవిధంగా నియోజకవర్గం లోని బుక్కపట్నం మండల కేంద్రంలో గత వైసిపి హాయంలో నాడు నేడు ద్వారా కోటి 70 లక్షల రూపాయలతో మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే బాలికల వసతి నూతన భవన నిర్మాణం చేపట్టారని కేవలం 70 లక్షలు మాత్రమే నిధులు విడుదల చేయడంతో మిగతా పనులు పూర్తి కాక బాలికల వసతి గృహం అర్ధాంతరంగా ఆగిపోయిందని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. కనీసం ఆ బాలికల వసతి గృహం పూర్తి చేయాలంటే



ప్రస్తుతం రూ.3కోట్లు అవసరం అవుతాయని ,వేంటనే అదనంగా ఈ 3కోట్లు నిధులు కేటాయించి ఆ భవనాన్ని పూర్తిచేయాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితాను కోరారు. బీసీ చేనేత సంక్షేమ శాఖ మంత్రి సవిత స్పందిస్తూ ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అన్ని బీసీ ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు . బుక్కపట్నం బీసీ వెల్ఫేర్ బాలికల వసతి గృహ నిర్మాణ పనులు త్వరగా నిర్మాణం పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని 24 జిల్లాల్లో మెగా డీఎస్సీ కోసం శిక్షణ పొందే బీసీ అభ్యర్థులకు ప్రభుత్వం ద్వారా శిక్షణ తప్పకుండా ఇప్పిస్తామని సభ ద్వారా మంత్రి సవితా వెల్లడించారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి



# ఐటీ మంత్రి నారా లోకేష్‌ను కలిసిన మహిళా ఎమ్మెల్యేలు

## – మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపిన మంత్రి లోకేష్ – మహిళాభ్యున్నతి కోసం కృషి చేస్తున్నందుకు మంత్రికి కృతజ్ఞతలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సహచర మహిళా శాసనసభ్యులతో కలసి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తో భేటి అయ్యారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో తోటి మహిళా శాసనసభ్యులు, మంత్రులతో కలిసి ఆమె లోకేష్ ను కలిసారు. అసెంబ్లీ సమావేశాల అనంతరం ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ మహిళా ఎమ్మెల్యేలతో లోకేష్ ఫోటోలు దిగారు. మహిళా ప్రజాప్రతినిధులకు ఆయన అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి మహిళలు పడ్డ కష్టాన్ని ఎప్పటికీ మర్చిపోలేమన్నారు. వారికిచ్చిన హామీలను కూడా త్వరలోనే నెరవేరుస్తామని లోకేష్ అన్నారు. ముఖ్యంగా మహిళా ఎమ్మెల్యేలకు.. ఈ ప్రభుత్వంలో ప్రత్యేక గౌరవం ఉంటుందని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళా భద్రతకు, మహిళాభ్యున్నతికి ఇస్తున్న ప్రాధాన్యత పట్ల ఎమ్మెల్యేలు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ లు మహిళా పక్షపాతిగా ఉంటున్నారన్నారు.

# మార్చి 10న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

**- సిపిఐ, సిపిఎం నాయకులు**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఈ నెల 10న సోమవారం శ్రీ సత్యసాయి జిల్లాలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ, సిపిఎం అనుబంధ సంస్థలు ఏపీ రైతు సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దన్న, సిపిఐ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మహాదేవ్, అంకె ఆదినారాయణ, హైదర్ వలీ, ఎస్హెచ్ భాష, మారుతి, అగ్గి రామ్మోహన్, చింతా ముత్యాల పలు సిపిఎం పార్టీ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీన జిల్లాలోని కలెక్టరేట్ ముట్టడిని నిర్వహిస్తున్నామని కేంద్ర ప్రభుత్వం రైతుల పట్ల అవలంబిస్తున్న వ్యతిరేక విధానాన్ని మానుకోవాలంటే పెద్ద ఎత్తున పోరాటం సలుపుతున్నామని తెలిపారు. రైతు సమస్యలన్నీ పరిష్కారం చేయాలని ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని పట్టాలకు గిట్టుబాటు ధర, బీమా సౌకర్యం కల్పించాలని, హంద్రీనీవా కాలువలను వెడల్పు చేస్తూ అన్ని చెరువులకు నీటిని సరఫరా చేయాలని, సాగులో ఉన్న వారికి మాత్రమే పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని, షెడ్యూల్ పేరుతో సేకరించి పరిశ్రమలు ఏర్పాటు చేయని ప్రాంతాలలో భూములను రైతులకు తిరిగి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. పట్టు రైతుల ప్రోత్సాహక బకాయిలు రూ.72 కోట్లు వెంటనే విడుదల చేయాలని, రైతుల అకౌంట్లోకి జమ చేయాలని వారు తెలిపారు. కరెంటును ఒకేసారి పగలు పంపిణీ చేయాలని, పంట కాలువలను మరమ్మత్తు చేయాలని, పాల రైతులకు గిట్టుబాటు ధర, పశుగ్రాసం, దానా, వైద్య సౌకర్యాలు ప్రభుత్వమే భరించాలని తెలిపారు. దాణాపై 50 శాతము సబ్సిడీ ఇవ్వాలని తెలిపారు. ఆవులకు గేదెలకు ప్రభుత్వమే ఇన్సూరెన్స్ పథకం ప్రచారం చేసి అమలు చేయాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రైతులపై విధించే మూడు నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. పై విధంగా తాము 17 సమస్యలను పరిష్కరించేంతవరకు తాము ఐక్యమితంగా పోరాడుదాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులతో రైతాంగానికి తీవ్ర నష్టం

**- లైనింగ్ పనుల ప్రతిపాదనలను వెనక్కు తీసుకునేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లండి**

**-రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ కు మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి వినతి**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రైతాంగానికి తీవ్ర నష్టం చేకూర్చే హంద్రీనీవా కాలువ లైనింగ్ పనుల ప్రతిపాదనలను వెనక్కి తీసుకునేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి శుక్రవారం రైతులతో కలిసి జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ డా .వినోద్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం విశ్వేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రస్తుతం హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులను కేవలం కాంట్రాక్టర్ల జేబులు నింపేందుకు చేపడుతుంది తప్ప, సాగునీటి కాలువల ద్వారా రైతులకు పొలాలకు నీరు అందించేందుకు కాదని విమర్శించారు. హంద్రీనీవా కాలువ జీడిపల్లి నుంచి పుంగనూరు బ్రాంచ్ కెనాల్ వరకు లైనింగ్ పనులు చేపట్టాలని కూటమి ప్రభుత్వం, ఎస్టిమేషన్లు తయారుచేసి టెండర్లను పిలిచి లైనింగ్ పనులు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. కాలువకు లైనింగ్ పనులు చేస్తే జీడిపల్లి పుంగనూరు బ్రాంచ్ కాలువల చుట్టుపక్కల బోర్లు, కాలువ వెంబడి గల పల్లెలో తాగునీటి బోర్లలో రీఛార్జ్ కావని, దీనివల్ల జిల్లాలోని రైతులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆయన అన్నారు. లైనింగ్ పనులను జిల్లా ప్రజలు, రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని, ప్రభుత్వం వెంటనే కాలువ లైనింగ్ పనుల ప్రతిపాదనను వెంటనే వెనుక తీసుకోవాలని విశ్వేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. లైనింగ్ పనుల వల్ల రైతులకు, ప్రజలకు జరిగే నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి లైనింగ్ పనులు ఆపేలా చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ ను విశ్వేశ్వర రెడ్డి రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా నాయకులు వీరన్న, కె.వి రమణ, కూడేరు మండల వైసీపీ నాయకులు రాజశేఖర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, హంద్రీనీవా కాలువ కింద భూములు ఉన్న రైతులు పాల్గొన్నారు.

# డిగ్రీ సెమిస్టర్ పరీక్ష ఫీజును చెల్లించడానికి సమయం పెంచాలి

**-జిల్లాలో 7000 మంది విద్యార్థులు ఉంటే రెండు వేల మంది కూడా ఇంకా చెల్లించలేదు**

**-డిగ్రీ పరీక్ష ఫీజు అప్పర్ అప్లోడ్ చేయడం కోసం సమయం పొడిగించాలి..**

**-ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** అనంతపురం జిల్లా వ్యాప్తంగా శ్రీకృష్ణదేవరాయ ఎస్కే యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ చదువుతున్న విద్యార్థులు దాదాపు 7వేలకు పైగా ఉంటున్నారు. సోమవారం విద్యార్థులకు డిగ్రీ సెమిస్టర్ ఫీజు చివరి రోజున కావడంతో అప్పర్ ఐడి ఎన్రోల్ చేసుకోవడంలో చాలా లేట్ అవ్వడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పరీక్ష ఫీజు చెల్లించడానికి గడువు పెంచాలని ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా వ్యాప్తంగా శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పరిధిలో డిగ్రీ చదువుతున్న విద్యార్థులు సుమారు 7వేలకు పైచిలుకు ఉన్నారని తెలిపారు. సోమవారం పరీక్ష ఫీజు చెల్లించడానికి చివరి రోజు కావడంతో కనీసం 20 నుంచి 30 శాతం విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించలేదని పేర్కొన్నారు. దీనికి ప్రధాన కారణం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అప్పర్ ఐడి అప్లోడ్ చేయాలని ఫీజు కట్టేటప్పుడే ఇది జరగాలని తెలపడం వలన విద్యార్థులు అప్పర్ ఐడి క్రియేట్ చేయాలంటే ఆధార్ కార్డుకు ఉన్న నెంబర్ లింకుకు ఓటీపీ రావడం జరుగుతుంది. చాలామంది విద్యార్థులు వారి ఆధార్ కార్డుకు లింక్ అయిన నెంబర్ వారి దగ్గర లేకపోవడంతో ఆధార్ కార్డును మొబైల్ నెంబర్ అప్డేట్ చేపించుకోవడం కోసం టైం తీసుకోవడం జరుగుతుందన్నారు. దానికోసం దాదాపు 15 నుంచి 20 రోజులు పట్టడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఒక్కొక్క విద్యార్థి అపర్ ఐడి క్రియేట్ చేయాలంటే కనీసం ఐదు నిమిషాలు పైబడి పడుతున్నది. అదేవిధంగా కొంతమంది విద్యార్థులు అపార్ ఐడి రెండు రోజులు చేసుకోవడానికి ఆధార్ కార్డుతో లింక్ అయినా నెంబర్ వారి దగ్గర లేకపోవడం వలన చాలా ఇబ్బందులు పడుతున్నారు దానికోసం ఒక ప్రత్యామ్నాయం చూడాలని తెలిపారు. కావున విద్యార్థుల ఇబ్బందులు గుర్తించి ఎస్కే యూనివర్సిటీ రిజిస్టర్ రమేష్ బాబు, ఎస్కే యూనివర్సిటీ ఎగ్జామినేషన్ కంట్రోలర్ లోకేష్ డిగ్రీ పరీక్ష ఫీజు విద్యార్థులు చెల్లించడానికి సమయం పెంచాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి కోరారు. విద్యార్థుల ఇబ్బందులను గుర్తించి తక్షణమే పరీక్ష పేజీ సమయాన్ని పెంచాలని డిమాండ్ చేశారు.

## ఈ నెల 10న పాఠశాల రాతి బండకప్పులు వేలం

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్:** మండలంలోని తుమ్మలకుంట్ల పల్లి పంచాయతీ పెద్దసానివారిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఈ నెల 10న రాతి బండ కప్పుల వేలం పాట కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రధానోపాధ్యాయులు బీవీ ప్రసాద్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో మన బడి మన భవిష్యత్తు పనులలో భాగంగా పాఠశాల ఆవరణలో ప్రధాన ద్వారం వద్ద ఏర్పాటు చేసిన రాతి కప్పుల బండలను తొలగించేందుకు మండల విద్యా శాఖాధికారికి వినతి పత్రం సమర్పించగా,30 రాతి కప్పులు వేలం పాట కార్యక్రమం నిర్వహణకు అనుమతించినట్లు ఆయన పేర్కొన్నారు. అందులో భాగంగా ఈ నెల 10 స్థానిక పాఠశాలలో వేలం పాట నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 11 గంటలకు వేలం పాట కార్యక్రమంలో పాల్గొనే ఆసక్తి ఉన్న వారు రూ. 2 వేలు ధరవత్తు చెల్లించాలన్నారు.

## హిందువుల మీద జరిగిన దాడిపై ఖండన

**విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ చౌదరి**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ నగరం శ్రీ కాశి విశ్వేశ్వర స్వామి దేవస్థానం నందు విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ చౌదరి అధ్యక్షతన పత్రికా విలేఖరుల సమావేశాన్ని నిర్వహించటం జరిగింది. మొన్న రాయచోటిలో నిర్వహించిన వీరభద్ర స్వామి పార్వేటు ఉత్సవం సందర్భంగా అక్కడ ఉన్న భక్తులు, మహిళలు మరియు హిందువుల మీద జరిగిన దాష్టీకానికి నిరసనగా విశ్వ హిందూ పరిషత్ శ్రీ సత్యసాయి జిల్లా తరుపున దాడిని ఖండిస్తూ ఇలాంటివి మళ్ళీ పునరావృతం కాకుండా పోలీసు వారు తగిన ముందస్తు భద్రత తీసువోల్సిందిగా, అలగానే భవిష్యత్ లో రాబోయే హిందూ ఉత్సవాలకు, రథోత్సవలకు ఎక్కువ భద్రత ఇవ్వవలసిందిగా కోరటం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు గోసాయి హరిప్రసాద్, వేద వ్యాస్, సాయి ప్రసాద్, మారుతి రెడ్డి, నవీన్, నాగరాజు, కేదార నాథ్, రమేష్, కళ్యాణ చక్రవర్తి, ఉత్తేజ కృష్ణ, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో ప్రభుత్వ భూముల కబ్జాను అరికట్టాలి

**- బీఎస్పీ పార్టీ ఇంచార్జ్ సాకే వినయ్ కుమార్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం పట్టణంలో ప్రభుత్వ భూములను అక్రమంగా కబ్జా చేసే వారిని అరికడుతూ కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయములో గల డిఏఓ కతిజూన్ కుప్రా కు వినతి పత్రాన్ని బీఎస్పీ పార్టీ ఇంచార్జ్ శాఖ వినయ్ కుమార్ తో పాటు పరుగురు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ధర్మవరం రూరల్ ప్రాంతాల్లో ఇటుక బట్టి ఫ్యాక్టరీలు ఎటువంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నారని, అందులో పనిచేసే వాళ్లు కూడా ఇతర రాష్ట్రానికి చెందిన వ్యక్తులు అని మట్టిని కూడా అక్రమంగా తరలిస్తున్నారని తెలిపారు. అలాగే నియోజకవర్గంలోని బత్తలపల్లి మండలం సంజీవపురం గ్రామ సచివాలయం రైతు భరోసా కేంద్రాలు అనుకొని 50 సెంట్లు ప్రభుత్వ భూమి కలదని అక్కడ కొంతమంది నాయకులు అక్రమంగా ఎమ్మార్వో ద్వారా పొజిషన్ సర్టిఫికెట్లు పొందడం ఎంతవరకు సమంజసం అని తెలిపారు. కొన్ని సాకులు చూపి విలువైన ప్రభుత్వ భూమిని కొంతమంది వ్యక్తులు కాజేయాలని చూస్తున్నారని తెలిపారు. బత్తలపల్లి ఎమ్మార్వో ఏడు మందికి పొజిషన్ సర్టిఫికెట్ ఎలా ఇస్తారని వారు ప్రశ్నించారు. అక్కడ ఇల్లు కోల్పోయిన వారిలో ఎస్సీ, బీసీలు కూడా ఉన్నారు. కాబట్టి మీరు తగిన విచారణ జరిపి బహుజనులకు న్యాయం చేయాలని వారు కోరారు. ప్రస్తుతం పట్టాలు పొందిన వారు పొందేందుకు సిద్ధంగా ఉన్న వారంతా ఒకే సామాజిక వర్గం కావడంతో ఎస్సీ బీసీ ఎస్టీ మైనారిటీ సామాజిక వర్గాల వారు అభ్యంతరం తెలుపుతున్నారని తెలిపారు. ఒకే సామాజిక వర్గానికి పొజిషన్ సర్టిఫికెట్లు ఎలా ఇస్తారని బహుజన సమాజ పార్టీ ఆధ్వర్యంలో వారు ప్రశ్నించడం జరిగిందన్నారు. అదేవిధంగా అక్కడ ఉన్నటువంటి చింత వనములో చెట్లను కొట్టేసి రెండు ఎకరాల భూమిని కూడా అక్రమాలకు గురి చేయడం జరుగుతోందని తెలిపారు. కావున తగిన విచారణ జరిపి బత్తలపల్లి ఎమ్మార్వో పై ఆక్రమిస్తున్న వారందరిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా వారోత్సవాలు




**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఈ తోడు గ్రామంలో శుక్రవారం మహిళా దినోత్సవ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పురవీధులలో ర్యాలీ నిర్వహించి అనంతరం మహిళా అభివృద్ధికి తోడ్పడే అంశాల గురించి ఆర్ డి టి సి ఓ ఖుషి గా తెలిపారు. ముఖ్యంగా మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగేంద్ర బాబు, ఐసిడిఎస్ సూపర్వైజర్ జయమ్మ, అంగన్వాడి కార్యకర్త రామాంజులమ్మ, శాంతమ్మ, ఆర్డిటి సి బి టి అరుణమ్మ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## మేం మారం... అక్రమ మట్టి తరలిస్తున్న జెసిబి, టిప్పర్ జప్తు

### - మండలంలో రెచ్చిపోతున్న ఇసుక మాఫియా
### - అదుపులోకి తీసుకొన్న పోలీసులు

పరిగి మేజర్ న్యూస్:. ఉన్నది ఉన్నట్లుగా "నేటి దినపత్రిక సూర్య" లో వరుస కథనాలతో అక్రమ మట్టి ఇసుక తరలించడంలో బరితెగింపుకు అలవాటు పడి, అనధికారికంగా రాత్రి సమయంలో అక్రమ మట్టి తరిలిస్తున్నది ఎవరు అనేది మండల వ్యాప్తంగా ప్రజలకు అధికారులకు కూడా స్పష్టంగా అందరికీ అర్థమయ్యేలా కథనలు ప్రచురితమైంది. పరిగి మండలం పరిధిలోని జయమంగళీ నది పరివాహక ప్రాంతంలో గురువారం రాత్రి అక్రమ మట్టి రవాణాకు అడ్డగా మారింది అనుమతి లేకుండా మట్టి తరలిస్తున్నరాన్న సమాచారం తెలుసుకున్న పరిగి పోలీసులు అక్కడికి చేరుకొని నెంబర్ ప్లేట్ లేని ఒక జెసిబి ఒక టిప్పర్ అదుపులోకి తీసుకున్నారు. గతంలో కూడా మట్టి తరలిస్తున్న టిప్పర్ జెసిబి లకు అధికారులు జరిమానా విధించారు ఈ వాహనాలకు సంబంధించిన యజమానులు కూటమి ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు ఏ చిన్న కార్యక్రమం నిర్వహించిన వీళ్లు మొదటి స్థానంలో ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తారు. అక్రమ మట్టి తరలిస్తున్న వాహనాలు విషయంలో ఎస్ఐ రంగడు యాదవ్ గారిని వివరణ కోరగా జెసిబి టిప్పర్ చౌడప్ప కు సంబంధించినది గుర్తించామని తెలిపారు

### ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి

ఓ వైపు ప్రకృతి సంపద కళ్లముందే అన్యాక్రాంతమవుతుంటే ప్రభుత్వానికి ఆదాయమైనా సమకూరుతుందా అంటే అదీ లేదు. మట్టి తోలేందుకు ప్రభుత్వానికి పన్ను చెల్లించాలి. గతంలో ట్రాక్టర్ల ద్వారా మట్టి తరలింపు సాగేది. ప్రస్తుతం టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నారు. ఒక టిప్పర్లో 12 ఘనపు మీటర్ల వరకు మట్టి పడుతుంది. పరిగి మండలం వ్యాప్తంగా అనేకమంది మట్టి తవ్వకాలు కొనసాగిస్తున్నారు. రోజుకు రాత్రింబవళ్లు 100నుంచి 200 టిప్పర్ల మట్టి అక్రమంగా తరలిపోతోంది. ప్రభుత్వ ఆదాయానికి అక్రమార్కులు గండి గొడుతున్నారు.

## అన్యాక్రాంతమైన ప్రభుత్వం భూములను స్వాధీనం చేసుకోవాలి

### - రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ

పుట్టపర్తి రూరల్ మేజర్ నన్యూస్ అర్హులు కాకుండా అనర్హులు పొందిన భూములను, స్థలాలను ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలని రాయలసీమ కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు శుక్రవారం తాసిల్దార్ కళ్యాణ్ కు వినతిపత్రం అందజేశారు.కప్పలబండ రెవిన్యూ పొలంలో (జ్యోతిర్లి%శీ%గం వెనుక వైపునసర్వే నంబర్లు 209, 309, 314లో గల ప్రభుత్వ భూమిని కొందరు స్థిరాస్తి వ్యాపారులు, ఆక్రమించి లేఓట్ వేసి క్రయవిక్రయాలు చేశారు. 2022 లో అప్పటి తహసీల్దార్ అక్రమ నిర్మాణాలను ఆపుతూ నోటీసులు మంజూరు చేసి పునాదులను కూలదోశారు. అయితే ప్రస్తుతం అదే వ్యాపారస్తులు మళ్ళీ వాటిలో అమ్మకాలు మెదలు పెట్టారని. యన్ టి చౌదరి రోడ్ పక్కన ఒక వ్యక్తి అర ఎకరం ఆక్రమించి అనధి కారికంగా బ్రిక్స్ ఫ్యాక్టరీ నడుపుతున్నాడని, మరికొందరు లే ఔ ట్ వేసి అమ్ముతున్నారని. వీరికి నోటీసులు ఇచ్చి సదరు ప్రభుత్వ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని వారు కోరారు. సాగు కోసం ఇచ్చిన డి-పట్టాలను యాక్ట్ 9 %శీట% 77 ప్రకారం అమ్మినా,కొన్నా నేరం. విలువైన భూములు స్థిరాస్తి వ్యాపారుల చేతుల్లోకి వెళ్లాయని వారు అమ్మి సొమ్ము చేసుకుని సామాన్య ప్రజలను మోసం చేస్తున్నారని అమ్మినదాన్నే పదేపదే అమ్ముతూ పలువురిని మోసగిస్తున్నారని, అమ్మినవారికి, కొన్నవారికి నోటీసు లు జారీ చేసి సదరు భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ప్రజాప్రయోజనాలకు వినియోగించు కోవాలని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ సభ్యులు కోరారు.



## ఫీజు పోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### - కన్వీనర్ మండెం రవికుమార్ రెడ్డి

నల్లచెరువు, మేజర్ న్యూస్ :నల్లచెరువు మండల నూతన వైఎస్ఆర్సీపీ కన్వీనర్ మొండెం రవి కుమార్ రెడ్డి తన నివాసంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. వైఎస్ఆర్సిపి కదిరి ఇంచార్జ్ మక్బూల్ అహ్మద్ ఆదేశాలు మేరకు ఈనెల 12వ తేదీ శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ ఆఫీసు యందు ఫీజు పోరు కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వంలో పేద విద్యార్థులకు అండగా చిన్న స్థాయి విద్య నుండి, ఉన్నత స్థాయి విద్య వరకు అందరికీ అండగా ఉంటూ విద్య కు అండగా ఉన్న ప్రభుత్వం మన వైయస్సార్సీపి అని తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చి నేటికీ కూడా ఇటువంటి పథకాలు అమలు చేయకుండా ప్రజలను సైతం మోసం చేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం, వారి విధానాలను వ్యతిరేకిస్తూ పేద విద్యార్థులకు ఇచ్చిన మేరకు అమ్మఒడి, ఫీజు రీయింబర్స్మెంట్, వెంటనే చెల్లించాలి అనే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ వారికి వినతిపత్రం ఇస్తూ పేదలకు అండగా నిలబడుతున్న పార్టీ వైఎస్సార్సీపీ అని, ప్రజలు ప్రతి ఒక్కటి గమనిస్తున్నారని, గత ప్రభుత్వంలో ఇంటి వద్దకే పథకాలు అందేవని, ఇచ్చిన హామీల మేరకు ప్రతి పథకాన్ని లబ్ధిదారులకు అందజేయాలని డిమాండ్ చేశారు. రాబోవు రోజుల్లో వైయస్సార్సీపి అధికారంలోకి రానున్నదని, రాజన్న బిడ్డ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలు ఆనందంగా ఉండే వారిని, ప్రజా నేత వైయస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియా డారు. తనను నమ్మి మండల కన్వీనర్ గా అవకాశం ఇచ్చిన. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, ఎంపీ మిధున్ రెడ్డి,



కదిరి వైయస్సార్సీపి ఇంచార్జ్ మక్బూల్ అహ్మద్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎటువంటి లోపాలు ఉన్న అందరినీ కలుపుకుపోయే గ్రామస్థాయి నుంచి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అనంతరం ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు, నూతన కన్వీనర్ మొండెం రవికుమార్ రెడ్డికి దృశ్యాలువలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. తనకల్లు వైయస్సార్సీపి కన్వీనర్ మబ్బు అశోక్ రెడ్డిని, మండల కన్వీనర్ రవికుమార్ రెడ్డి ఘనంగా సన్మానించారు. కార్యక్రమం లో ఎంపీటీసీలు కోనపల్లె రమణారెడ్డి, కోనపల్లె నరసింహా రెడ్డి, సుమియా రఫీ, గంగన్న, సర్పంచ్ హైటెక్ రమణ, ఆదిమూర్తి, మాజీ సింగల్ విండో డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, మైనార్టీ నాయకులు రఫీ, మాజీ టెంపుల్ డైరెక్టర్ యనమల ఆనంద్ రెడ్డి, యనమల సోమిరెడ్డి, పోరెడ్డి వెంకటరెడ్డి, పోరెడ్డి చెన్నకేశవరెడ్డి, ఆనంద్ రెడ్డి, పల్లె వెంకట్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, బంధార్ల పతి, రామ్మోహన్, ఆది నారాయణ, సర్పంచ్ హైటెక్ రమణ, బాలు నాయక్, రవి రమేష్, నగేష్, గోవిందు, సలీం, ఖాదరవలి. బికర్ సాబ్, ఇస్మాయిల్, సుక్కూర్, లోక్నాథ్ రెడ్డి, సోషల్ మీడియా కమ్మవారి పల్లి అంజి, కళ్యాణ్, నరేష్, అశోక్, దాదు, లతోపాటు పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు మధ్యంతర భృతి ప్రకటించాలి

### - యస్ సి, యస్ టి, ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కటిక జయరాం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు గడిచినా ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల సమస్యల పరిష్కారం చేయలేదని ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ క్యాస్ట్ష్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కటిక జయరాం విమర్శించారు. శుక్రవారం నగరంలో అసోసియేషన్ ముఖ్య కార్యకర్తల సమవేశంలో జయరాం మాట్లాడుతూ కూటమి నేతలు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. మధ్యంతర భృతి వెంటనే ప్రకటించాలన్నారు. ఇంతవరకు 12 పీఆర్సీ కమిటిని నియమించాలని, ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఒక డి ఏ కూడ ప్రకటించలేదన్నారు. వెంటనే రెండు డి ఎ లు ప్రకటించాలని, పెండింగ్ బకాయిలు త్వరగా చెల్లించాలని డిమాండ్ చేశారు. పెన్షనర్లకు సి పి యస్ ఉద్యోగులకు కరువు భత్యం బకాయిలు నగదు రూపంలో చెల్లించాలని పదవి విరమణ చేసిన ఉద్యోగులకు రావల్సిన




బకాయిలు త్వరగా చెల్లించాలన్నారు. యస్ సి యస్ టి ఉద్యోగులపై దాడులు చేసి వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఈకార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి రాజారమేష్, ఉపాధ్యక్షులు సునీల్ కుమార్ ,లక్ష్మీనారాయణ,సునీల్ కుమార్, ప్రకాష్ బాబు,హొనూన్నరప్ప,సూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకుల డిమాండ్‌ను శాసనసభలో ప్రస్తావించడం హర్షనీయం

### - జిల్లా వాల్మీకి బోయ సంఘం అధ్యక్షులు కనుమ ప్రభాకర్

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: అన్ని రంగాలలో వెనుకబడి దుర్భర జీవనం కొనసాగిస్తున్న వాల్మీకి బోయల ఆత్మగౌరవ పరిరక్షణ, సమస్యల, హక్కులు ను తీర్చడానికి శాసన సభ్యులు, మంత్రులు శాసనసభలో ప్రస్తావించడం వాల్మీకి బోయల చరిత్ర లో ముందడుగు అని, కూటమి ప్రభు త్వం తగు చర్యలు చేపట్టడం హర్షణీయమని సత్యసాయి జిల్లా వాల్మీకి బోయ సంఘం అధ్యక్షులు కనుమ ప్రభాకర్ పేర్కొ న్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా వాల్మీకి బోయలను ఏజెన్సీ ప్రాంతంలో ఎస్టీలుగా, మైదాన ప్రాంతంలో బీసీలుగా పరిగణించ డం వలన రాజ్యాంగ బద్ధంగా పొందాల్సిన సౌకర్యాలు అందని పరిస్థితి రాష్ట్రంలో నెలకొని ఉందన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని దశాబ్దాలుగా పోరా డుతున్న తమ న్యాయమైన హక్కు సాధన కోసం గతంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఎంతో కృషి చేశారని, సత్యపాల్ కమిటీ, కారం శివాజీ కమిటీల ఆధారంగా రూపొందించిన నివేదికల ద్వారా బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలంటూ శాసనసభలో తీర్మానం సైతం చేయడం జరిగిందన్నారు. తమ సమస్యలను గుర్తించిన కూటమి ప్రభుత్వం వాల్మీకి బోయల సంక్షేమం అభివృద్ధి కోసం గతంలో, ప్రస్తుతం పలు చర్యలు చేపట్టడం అభినందనీయమన్నారు. కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ కూటమి ప్రభుత్వాలు ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో తమ న్యాయమైన హక్కుల సాధన కోసం ప్రధాని నరేంద్ర మోడీ దృష్టికి తీసుకొని వెళ్లి పార్లమెంటు లో చట్టం చేయించాలన్నారు.



వాల్మీకి బోయల పట్ల ఉన్న గౌరవం, సాను భూతితో కూటమి ప్రభుత్వం వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటిం చడం జరిగిందని, వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలన్న తమ న్యాయమైన హక్కులను నెరవేర్చ డానికి కూటమి ప్రభుత్వం పాటుపడిన ఎల్లవేళలా వాల్మీకి బోయలు కూటమికి కృతజ్ఞతగా ఉంటారన్నారు. పార్టీలకతీతంగా వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి అన్ని రాజకీయ పార్టీలు సాయం అందించాలన్నారు. తమ సమస్యలను పార్లమెంటు దృష్టికి తెచ్చి వాటిని పరిష్కరించడానికి అన్ని రాజకీయ పార్టీలు సాయం అందించాలన్నారు. తమ సమస్యలను, ఎస్టీ జాబితాలో చేర్చాలన్న దశాబ్దాల తమ డిమాండ్ ను శాసనసభలో ప్రస్తావించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి, రాష్ట్ర, కేంద్ర స్థాయిలో కృషి చేస్తున్న ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



## హరీష్ పాఠశాలలో ఘనంగా సరస్వతి పూజ

కదిరి రూరల్, మేజర్ న్యూస్ : కదిరి మండలం లోని ఎరుకల వాండ్ల పల్లి సమీపంలోని హరీష్ పాఠశాలలో ఉన్న సరస్వతి ఆలయంలో శుక్రవారం ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.ఎస్. కిరణ్ అధ్యక్షతన 10వ తరగతి విద్యార్థులు సరస్వతి పూజ ఘనంగా నిర్వహించారు. పూజారి ప్రసాద్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ నుంచి జరిగే పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రతి విద్యార్థి బాగా చదివి మంచి మార్కులు సాధించి పాఠశాల, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని కోరారు. ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని, ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా ధ్యాసతో చదవాలని హరీష్ స్కూల్ సెక్రటరీ సాయి కిరణ్ సూచించారు. విద్యార్థులు ఏకాంతంగా యోగ, ధ్యానం చేస్తే పరీక్షల సమయంలో ఒత్తిడిని నివారించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## కక్కలపల్లి కాలనీలో సెల్ టవర్ ఏర్పాటుపై అభ్యంతరాల స్వీకరణ



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము రూరల్ మండలం కక్కలపల్లి పంచాయతీలోని కక్కలపల్లి కాలనీలో సెల్ టవర్ ఏర్పాటుపై స్థానిక ప్రజలతో మండల అధికారులు, సెల్ టవర్ నిర్వాహకులు అభ్యంతరాల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో దివాకర్, ఈవోపీఆర్డి వెంకటనాయుడు పంచాయతీ కార్యదర్శి యు.హిదయతుల్లా హాజరయ్యారు. సెల్ టవర్ నిర్వాహకులు మాట్లాడుతూ కాలనీలో సెల్ టవర్ ఏర్పాటు వల్ల ఎలాంటి హాని, ఇబ్బంది ఉండదని కాలనీ ప్రజలకు తెలియజేయగా... ఎట్టి పరిస్థితుల్లో మా కాలనీలో సెల్ టవర్ ఏర్పాటు చేయవద్దని... మరోకచోట ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు.

## వ్యక్తి ఆత్మహత్య

అగళి మేజర్ న్యూస్ : మండలంలోని హల్లికేర గ్రామానికి చెందిన బసవరాజు జీవితంపై మనస్థాపం చెంది తన పొలంలో విషం తాగి ఆత్మహత్య చేసుకొన్న సంఘటన శుక్రవారం చోటుచేసుకొంది. ఎస్సై వీరేష్ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. బసవరాజు జయమ్మ లకు గత 27 సంవత్సరాల క్రితం పెళ్లి కాగా వారికి ఒక కుమారుడు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ముగ్గురు కుమార్తెలకు వివాహం కాగా కుమారుడు బెంగళూరులో కూలి పని చేసుకుంటుండగా అతనికి తోడుగా తల్లి జయమ్మ బెంగళూరులోనే ఉంటుందని తరచూ బసవరాజు కూడా బెంగళూరులోనే ఆమెతో ఉండేవాడని ఈ క్రమంలో బసవరాజు తన భార్య జయమ్మ ను స్వగ్రామానికి రావాలని పలుమార్లు విన్నవించిన ఆమె స్వగ్రామానికి రావడానికి నిరాకరించడంతో బసవరాజు జీవితంపై మనస్థాపం చెంది తన తోటలో ఎవరు లేని సమయంలో పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఎస్ఐ వీరేష్ వివరించారు. మడకశిర హాస్పిటల్ లో చికిత్స పొందుతు మృతి చెందారని తమకు సమాచారం మేరకు వెళ్లి మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిర్వహించినట్లు ఎస్ఐ వీరేష్ వివరించారు.

## మెగా డిఎస్సీ ఉచిత ఆన్‌లైన్ శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోండి

### –బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు బి.సుమనజయంతి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము జిల్లాలో టెట్ (టీచర్ ఎలిజిబిలిటి టెస్ట్)లో అర్హత సాధించిన అభ్యర్థులు బీసీ స్టడీ సర్కిల్ ద్వారా మెగా డిఎస్సీ ఉచిత ఆన్‌లైన్ శిక్షణ కోసం ఈనెల 10వ తేదీ లోగా ధరఖాస్తు చేసుకోవాలని బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు బి.సుమన జయంతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకు చెందిన బీసీ, ఈడబ్ల్యూఎస్ కేటగిరిలకు చెందిన అభ్యర్థులు మాత్రమే అర్హులని, ఉచిత ఆన్‌లైన్ శిక్షణ కోసం ఎంపిక టెట్ పరీక్షలో మార్కుల ఆధారంగా చేయబడుతుందని ఆమె తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు టెట్‌లో అర్హత సాధించిన మార్కుల పత్రము, నేటివిటి పత్రము, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, ఆధార్‌కార్డు, 2 పాస్‌ఫోటోలు జతపరిచి పెన్నార్ భవన్ సమీపంలోని బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో ధరఖాస్తులను అందచేయాలని ఆమె తెలిపారు.

# దేశ ప్రగతిలో మహిళలది గణనీయమైన పాత్ర : ఆర్డీవో

**కదిరి, మేజర్ న్యూస్ :** మహిళలకు సాధికారత సాధించడంలో తోడ్పాటు అందిస్తే దేశ ప్రగతిలో గణనీయమైన పాత్ర పోషిస్తారని కదిరి రెవెన్యూ డివిజన్ డివిజనల్ ఆఫీసర్ వీవీఎస్ శర్మ అన్నారు. శుక్రవారం సమత స్వచ్ఛంద సంస్థ , ఐసిడిఎస్ కదిరి ప్రాజెక్టు సంయుక్తంగా ఐసిడిఎస్ ఆఫీసులో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ప్రభుత్వం, ప్రభుత్వేతర సంస్థలు, చేస్తున్న కృషిని అందిపుచ్చుకుని ఎదగాలని తెలియచేశారు.ఒక కుటుంబం అభివృద్ధి చెందితే అది దేశ అభివృద్ధి పరిగణనలోకి తీసుకోవచ్చుని తెలిపారు.ఏ కుటుంబంలో అయితే మహిళ కు విలువ, గౌరవం,అభిమానం ఎ కుటుంబంలో ఉన్న వారి మధ్య అన్యో న్యత ఉంది అని అర్థం చేసుకోవచ్చు. అలాం టి కుటుంబాలు నేడు అరుదుగా కనిపిస్తున్నాయని తెలిపారు.ఏ సమాజం అయితే స్త్రీని ఉన్నతంగా చూస్తుందో ఆ సమాజం అభివృద్ధి వైపు నడుస్తున్నట్లు సూచికగా తీసుకోవచ్చని, అలాంటి సమాజం అరమరికలు లేకుండా సాఫీగా కొనసాగుతుందని తెలిపారు. ఇప్పుడు అన్ని రంగాల్లో పరిస్థితులు చాలా మారిపోయాయి. మారిన పరిస్థితులకు ఎవరైతే మారుతారో వారు రాణించగలరు.ప్రభుత్వం చేస్తున్న పథకాలు అందరికీ చేరే విధంగా అంగన్వాడీ కార్యకర్తలు పని చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. మహిళలు, అమ్మాయిలు పట్ల ఎవరైనా



అసభ్యకరంగా మాట్లాడిన ప్రవర్తించిన ప్రభుత్వ చట్టాలు చాలా కఠినతరంగా ఉన్నాయని వాటి పట్ల జాగ్రత్తలు కలిగి ఉండాలని సున్నితంగా సూచించారు. మహిళా దినోత్సవం సందర్భంగా విశేష సేవలను అందించిన మహిళలను సన్మా నించారు. ఈ కార్యక్రమంలో కదిరి సీడీపీఓ రాధిక అధ్యక్షత వహించగా, విశిష్ట అతిధిగా అరుణశ్రీ, మండల విద్యాధికారి చెన్న కృష్ణ, శివలత కౌన్స లర్ జిల్లా బాలల పరిరక్షణ సమితి, పట్టణ సీనియర్ వకీలు నరసింహులు, సమత సంస్థ ప్రతి నిధులు వెంకటేసులు, శ్రీనివాసులునాయుడు, బాబ్జాన్, ఉమాశంకర్ రెడ్డి,మౌనిక,మనోహర్, చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ ప్రతినిధి కొండప్ప, ఐసిడిఎస్ సూపర్వై జర్లు, మహిళలు పాల్గొన్నారు.

# బాలికపై అత్యాచారం కేసులో ఒకరికి 20 సంవత్సరాల జైలు శిక్ష... రూ 2 వేలు జరిమాన

### – బాధితురాలకు రూ. 5 లక్షల పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆదేశించిన గౌరవ ఫోక్సో కోర్టు జడ్జి

### – దర్యాప్తు అధికారులను, స్పెషల్ పిపి, కోర్టు కానిస్టేబుళ్లను అభినందించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : మైనర్ బాలిక పై అత్యాచారం చేసిన (పొఖ్సో) కేసులో వజ్రకరూరు మండలం వెంకటాంపల్లి పెద్ద తాండాకు చెందిన రమావత్ ధాక్యానాయక్ కు 20 సంవత్సరాలు జైలు శిక్ష, రూ. 2000/- జరిమానా విధిస్తూ గౌరవ అనంతపురం ఫోక్సో కోర్టు జడ్జి శ్రీమతి రాజ్యలక్ష్మి గారు ఈరోజు తీర్పు వెలువరించారు. బాధితురాలకు రూ. 5 లక్షల పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆదేశించారు.

**కేసు వివరాలు :**

2019 వ సంవత్సరం మే నెల 17 తేదీన ఓ మైనర్ బాలిక ను ధాక్యానాయక్ బలవంతంగా పొలంలోని చింత చెట్టు వద్దకు ఎత్తుకెళ్లాడు. అతని పంచెతో కాళ్లు చేతులు కట్టేసి నోట్లో గుడ్డలు కుక్కి అత్యాచారం చేశాడనే బాధితురాలి తల్లి ఫిర్యాది మేరకు అప్పటి వజ్రకరూర్ ఎస్ హెచ్ ఓ ఇబ్రహీం కేసు నమోదు చేశాడు. అప్పటి గుంతకల్ డి.ఎస్.పి ఖాసిం సాబ్ కేసును సమగ్రంగా దర్యాప్తు చేసి స్పెషల్ సెషన్స్ జడ్జ్ పోక్సో ట్రైల్ కేసెస్ కోర్టు అనంతపురం కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేశారు. ఈ కేసును పూర్తీ స్థాయిలో అన్ని కోణాల్లో విచారించిన అనంతపురం జిల్లా ఫోక్సొ కోర్టు జడ్జ్ రాజ్యలక్ష్మి నిందితుడికి 20 సంవత్సరాల జైలు శిక్ష.. రూ 2 వేలు జరిమాన విధించడంతో పాటు బాధితురాలకు రూ. 5 లక్షల పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆదేశించారు.

ఈ కేసును స్పెషల్ పీపీ ఈశ్వరమ్మ ప్రాసిక్యూషన్ తరపున వాదించారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు...కోర్టు మానిటరింగ్ సిస్టం సి ఐ వెంకటేష్ నాయక్, గుంతకల్ డీఎస్పీ .శ్రీనివాస్, వజ్రకరూర్ ఎస్సై నాగస్వామి పర్యవేక్షణలో కోర్టు లైజన్ ఆఫీసర్ ఏఎస్సై శ్రీనివాసులు, కోర్టు కానిస్టేబుళ్లు శ్రీనివాసులు, నాగార్జున, రజాక్ లు సాక్షులను సకాలంలో కోర్టులో హాజరు పరచి, నిందితునికి శిక్ష పడేందుకు తమ వంతు కృషి చేశారు. వీరందర్నీ ఎస్పీ అభినందించారు.

## గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు విస్తరణ పనుల్లో రైతులకు ఇక్కట్లు

### – రోడ్డు పనులు ఆపేసిన కుటాలపల్లి గ్రామస్తులు

నల్లమాడ, మేజర్ న్యూస్: గ్రామీణ రహదారుల వలన మెరుగైన సౌక ర్యాలు కల్పించడం జరుగుతుందని, అందులో భాగంగా గ్రీన్ ఫీల్డ్ హైవే రహ దారి పనులు గత కొన్ని నెలలుగా మండల సమీపంలోని పలు గ్రామాల మీద జరుగుతున్నాయి. అయితే ఈ పనులు వల్ల కొన్ని గ్రామాల లో పొలాలకు వెళ్లాలంటే రైతులకు నేషనల్ హైవే అధికారులు వైఫల్యం కారణంగా రైతులకు అనేక ఇబ్బందులకు గురవు తున్నారు.పొలాలకు వెళ్లాలంటే కిలోమీ టర్లు నడిచి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుం దని, వ్యవసాయం చేసుకోవడానికి కాడె ద్దులతో పోవాలంటే అనేక సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. దీంతో గ్రీన్ ఫీల్డ్ హైవే అధికారులు వెంటనే స్పందించి తమ గ్రామానికి సంబంధించిన రోడ్డు హైవే విస్తరణ పనుల్లో భాగంగా పొలాలకు దారి కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే ఆనేక మార్లు సంబంధించిన గ్రీన్ ఫీల్డ్ హైవే అధికారులకు మొరపెట్టుకున్న వారు పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో శుక్రవారం గ్రామస్తులం తా కలిసి రోడ్డు హైవే పనులను నిలిపివేసి రోడ్డుపై బైఠాయిం చారు. గ్రీన్ ఫీల్డ్ ఏ అధికారులు స్పందిం చకపోతే గ్రామస్తులతో కలిసి హైవే పనులు అడ్డుకుంటామని కుటాలపల్లి గ్రామ స్తులు హెచ్చరి స్తున్నారు. ఈ కార్య క్రమంలో గ్రామస్తులు ప్రజలు పాల్గొన్నారు.



## గర్భవతులకు భోజనం అందించడం పూర్వజన్మ పుణ్యం

### – లేపాక్షి ఆలయ చైర్మన్

లేపాక్షి,మేజర్ న్యూస్: లేపాక్షి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి వారం జరిగే పరీక్షలకు విచ్చేసిన గర్భిణీ మహిళలకు రమా మణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ అధినేత, సమాజ సేవకులు,లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ దాదాపు 84 మంది మహిళలకు ఉచితంగా పౌష్టికాహారం అందజేసే కార్యక్రమం ప్రతి వారం లాగే యథావిధిగా నిర్వహించడం జరిగింది. కరణం రమానందన్ వారి తల్లి పేరు మీద మాతృమూర్తులకు గర్భిణిలకు భోజనం ఉచితంగా అందజేయడం నా అదృష్టం అని అయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర డాక్టర్లు, వైద్య సిబ్బంది, గర్భిణీ మహిళలు, చైర్మన్ రమానందన్ , మిత్ర మండలి పాల్గొన్నారు.





## పార్టీ కన్వీనర్ ఇరుముడిలో పాల్గొన్న తెదేపా నాయకులు

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : తెదేపా కన్వీనర్ యూ. హనుమంత్ రెడ్డి శివ స్వామి మాల ధరించిన విషయం విధితమే. శుక్రవారం శ్రీశైలం కి బయలుదేరుతున్న నేపథ్యంలో మండలంలోని పలు గ్రామాల నుంచి తెదేపా నాయకులు , కార్యకర్తలు ఆయన ఇరుముడిలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ సోదరుడు ధనుంజయ రెడ్డి, సోమలాపురం గ్రామ కమిటీ అధ్యక్షుడు కురుబ శంకర్, హౌస గుడ్డం వన్నూరు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## టైలరింగ్ శిక్షణకు దరఖాస్తు చేసుకోండి

### - ఎంపీడీవో రఘునాథ్ గుప్తా

నల్లచెరువు, మేజర్ న్యూస్ :రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలకు అండగా ఉండాలని ఉద్దేశంతో బిసి, ఈ బీసీ, కమ్మ, రెడ్డి. క్షత్రియ, వైశ్య, బ్రాహ్మణ, కాపు, కులాల మహిళలకు ఉచిత బేసిక్ టైలరింగ్ శిక్షణ కొరకు అర్హత కలిగిన వారిని ఎంపిక చేయటకు సచివాలయం యందు వెల్ఫేర్ సిబ్బందిచే దరఖాస్తు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో రఘునాథ్ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆరోగ్య భద్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నకేంద్ర ప్రభుత్వం



నార్పల,మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎన్సీడీసీడీ 3.0 సర్వే నవంబర్ 14న ప్రారంభమైనట్లు వైద్య సిబ్బంది తెలియజేశారు.ఈ సర్వే ద్వారా ప్రజల ఆరోగ్య పరిస్థితిని అంచనా వేసి, అనేక ప్రాణాంతక వ్యాధులను గుర్తించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఈ సర్వేలో రక్తపోటు,షుగర్,గుండె సమస్యలు, ఊపిరితిత్తుల వ్యాధులు,కిడ్నీ సంబంధిత సమస్యలు, క్షయ,కుష్ఠు,లెప్రసీ, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్,నోటి క్యాన్సర్ లక్షణాలను గుర్తిస్తారని తెలిపారు.ఈ సర్వే పూర్తయిన తర్వాత "ఆయుష్మాన్ భారత్" కార్డు మంజూరు చేయబడుతుంది.ఈ కార్డు ద్వారా ఒక్కొక్కరికి రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యం అందించబడుతుంది.ప్రతి ఒక్కరూ ఈ సర్వేలో పాల్గొని తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవాలి. కేంద్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు.

## 535 సర్వేనెంబర్‌లో భూములు సాగు చేసుకుంటున్న పేద రైతులు..

### - అహుడా వారు భూములు ఖాళీ చేయమంటున్నరు అంటూ నిరుపేద రైతులు ఆవేదన..

కూడేరు మేజర్ న్యూస్ : ఉరవకొండ నియోజకవర్గం కూడేరుమండలంలోనికూడేరు గ్రామ పొలం సర్వే నెబర్ 535 లో రైతులు కురుగుంట లక్ష్మీదేవి, గానుగచిన్నపెద్దన్న, కురుబఅలివేళమ్మలు దాదాపు 50 సంవత్సరంలు నుండి 535 సర్వేనెంబర్ భూమిలో సాగు చేసుకునేవారు వీరి తాతగారు వీరి తదనంతరంతండ్రి గారు మరల వారి పిల్లలమైన మేం సాగు చేసుకుంటూ బోర్ల వేసుకొని ఆపొలంలోమామిడి, వేరుశనగ,కర్బుజ,టమోటా తదితర పంటలు సాగుచేసు కుంటున్నారు, ఆభూమి నందు ప్రభుత్వం తరపున ఆహుడా వారు వెంచర్ వేయాలంటూ అభూమిని ఖాళీ చేసి వెళ్లాలంటూ పేదరైతలైన మమ్ములను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు అని శుక్రవారం ఇంచార్జ్ మండల తాసిల్దార్ మహబూబ్ బాషా కు అర్జీ సమర్పించారు, వారు తాసిల్దార్ తో మాట్లాడుతూ మాకు మాభూమిని ఆహుడా వారికి ఇచ్చినట్లయితే నిరుపేద రైతులమైన మేము మాకు ఆహుడా వెంచర్ నందు మాభూమిలోనేమాకుటుంబ సభ్యులకు ప్లాట్లుఇవ్వాలని కోరారు,అదేవిధంగామాకు వేరే చోట అయిన సాగుభూమి ఏర్పాటు చేయాలని మా నిరుపేద కుటుంబ లుకు న్యాయం చేయాలని జిల్లా మండల అధికారులను కోరుతున్నట్లు వారు తెలియజేశారు. ఈకార్యక్రమం లో టీడీపీ మండల నాయకులు పుట్టానరేష్, వెంకటేష్,బట్టి సంగప్ప, పూజారి సుబ్బరాయుడు, నాగశేకర్, తదితరులు పాల్గొన్నారు..



## ఏఎన్ఎంలకు.. వైద్య ఆరోగ్యశాఖ పరమైన పనులు మాత్రమే చెప్పాలి

### - డియంఅండ్‌హెచ్ఓకు వినతి

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఏఎన్ఎం లకు ఎంపీహెచ్ఏలకు వైద్య ఆరోగ్యశాఖ విధానపరమైన పనులను మాత్రమే చేయించాలని ఇతర వాటిని చేయించి రాదని తెలుగునాడు మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఫిరోజ్ బేగంకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. వైద్య ఆరోగ్య శాఖ లో జీఓ ప్రకారం ఏఎన్ఎం ఎం పి హెచ్ కి వారి విధులు తప్ప వేరే ఏ పనులు చెప్పకూడదని కచ్చితంగా ఉన్నాకూడా, కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్, మంగళగిరి వారు వైద్య ఆరోగ్య శాఖకు చెందిన పనులు మాత్రమే చెయ్యాలి అని ప్రభుత్వ జీవో ఉత్తర్వులు ఇచ్చారు. అయినను ఎంపీడీవోలు, ఇతర సర్వేలు, ఇతర పనులు చెయ్యమని ఒత్తిడి చేస్తున్నారు. కావున తమరు పని భారం నుంచి విముక్తి కల్పించి అత్యఅవసర ఆరోగ్య సేవలను దృష్టిలో



ఉంచుకొని మన వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది కి సంభందించిన విధులు మాత్రమే చేయునట్లు ఆదేశాలు ఇవ్వవలసిందిగా తెలుగునాడు మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నరేంద్ర రెడ్డి, ట్రెజరర్ సురేంద్ర నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస రెడ్డి డిమాండ్ చేశారు.

## ఘనంగా మహిళా దినోత్సవం



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు లేపాక్షి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు, యువ కవి వడ్డి సుధాకర్ అధ్యక్షతన చిలమత్తూరు మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయం నందు మహిళాదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వడ్డి సుధాకర్ మాట్లాడుతూ సమాజ మనుగడకు మహిళ ముఖ్య పాత్ర పోషిస్తుందని కొనియాడారు. ఈఓఆర్డి ప్రభుదా మాట్లాడుతూ మహిళ లే సృష్టికి మూలమని చెప్పారు. వివిధ రంగాల్లో సేవలందిస్తున్న మహిళా మణులకు ఆత్మీయ సత్కారం చేసి, పలువురికి మహిళా రత్న పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా డాక్టర్ రామకృష్ణ, ఈ ఓ ఆర్ డి. ప్రభుదా, ఏ పి ఎం సువర్ణ, ఉపాధ్యాయులు అలీముల్లా, లేపాక్షి ఫౌండేషన్ కమిటీ సభ్యులు చంద్రశేఖర్, వివిధ రంగాలకు చెందిన మహిళలు పాల్గొన్నారు. మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల పలువురు మహిళలు లేపాక్షి ఫౌండేషన్ వారికి అభినందనలు తెలియజేశారు.

## ఫుట్బాల్ సామాగ్రితో మహిళలకు శుభాకాంక్షలు



మడకశిర, మేజర్ న్యూస్ : స్థానిక పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో మడకశిర ఫుట్బాల్ అసోసియేషన్ కోచ్ లు బాలాజీ, జగదీష్ ఆధ్వర్యంలో క్రీడాకారులు మహిళలకు , క్రీడా మైదానంలో ఫుట్బాల్ సామగ్రితో వినూత్నంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కోచ్ లు బాలాజీ, జగదీష్ మాట్లాడుతూ, మహిళలు సమాజానికి చేస్తున్న కృషిని వారి త్యాగాలను క్రీడాకారులకు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఫుట్బాల్ అసోసియేషన్ కోచ్ లు , పిఈ టి నాగభూషణ,రాజ, బాలాజీ, జగదీష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## వైకాపా రాష్ట్ర కార్యదర్శిని శ్రీనివాస రెడ్డిని సన్మానించిన నాయకులు



తనకల్లు, మేజర్ న్యూస్ :వైకాపా రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన పూల శ్రీనివాసరెడ్డిని శుక్రవారం స్వగృహం లో టి. సదుం గ్రామ వైకాపా నాయకులు కలిశారు. ఈ సందర్భంగా దృశ్యా లువలు, పూలమా లలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ హిమదర్ రెడ్డి, బీసీ కన్వీనర్ మోహన్, మైనార్టీ నాయకులు రెడ్డి పీరా, రమణారెడ్డి, రాజా రెడ్డి, జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీసీటీఎన్ఎస్, ఐసీజేఎస్ అప్లికేషన్‌లను సమర్థవంతంగా వినియోగించుకోవడంతో జిల్లా ఐ.టి.కోర్ టీం విభాగంకు అవార్డు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : పోలీసుశాఖకు అత్యంత ఉపయుక్తమైన సీ సీ టీ ఎన్ ఎస్ క్రైం క్రిమినల్ ట్రాకింగ్ అండ్ నెట్ వర్కింగ్ సిస్టం, ఐసీజేఎస్ ( ఇంటరాపరబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టం ) అప్లికేషన్ లను సమర్థవంతంగా వినియోగించుకోవడంతో జిల్లా ఐ.టి.కోర్ టీం విభాగంకు అవార్డు దక్కింది. నేషనల్ క్రైం రికార్డ్ బ్యూరో ద్వారా వచ్చిన అవార్డును ఐ.టి కోర్ టీం హెడ్ కానిస్టేబుల్ సుకుమార్ బాబుకు జిల్లా ఎస్పీ పి.జగదీష్ చేతుల మీదుగా ఈరోజు అందజేశారు. ఐ.టి అప్లికేషన్లను సమర్థవంతంగా వినియోగించుకోవడం, డాటా ఎంట్రీ పక్కాగా నిర్వహించే వారికి రాష్ట్ర వ్యాప్తంగా 2 అవార్డులను వారు ఇవ్వడం అనవాయితీగా వస్తోంది. కానిస్టేబుల్ నుండి ఏఎస్సై హోదా వరకు ఒకరికి... ఎస్సై ఆపై అధికారుల వరకు ఇంకొకరికి అవార్డులు ఇవ్వడంతో ఐ.టి కోర్ టీం హెడ్ కానిస్టేబుల్ సుకుమార్ బాబుకు దక్కింది. ఈ అవార్డును రాష్ట్ర డిజిపి కార్యాలయంలోని పి.సి.ఎస్ విభాగానికి ఎన్సీ ఆర్ బీ వారు పంపగా... జిల్లాకు రావడంతో ఎస్పీ సదరు అవార్డును అందజేశారు.

## నల్లమాడ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలకు సౌండ్ స్పీకర్ వితరణ

నల్లమాడ, మేజర్ న్యూస్ :ఆస్ట్రేలియాకు చెందిన సత్యసాయి భక్తులు నల్లమాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సౌండ్ స్పీకర్లు వితరణగా ఇచ్చారు. శుక్రవారం సత్యసాయి భక్తులు షామీర్ ఆధ్వర్యంలో దాదాపు పదివేల రూపాయలు విలువ చేసే సౌండ్ స్పీకర్ ని ఉన్నత పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, సత్య సాయి బాబా చిత్రపటానికి పూల మాలలు వేసి భక్తి గీతాలు ఆలపిస్తూ భజనలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి వేమ నారాయణ మాట్లాడుతూ భగవాన్ సత్యసాయి బాబా చూపిన సేవా మార్గంలో ప్రయాణిస్తున్న ఆస్ట్రేలియా సత్యసాయి భక్తులకు సత్య సాయి బాబా దీవెనలు ఎల్లవేళలా ఉండాలని, వారు మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగించాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు సత్యసాయి భక్తులు దాతృత్వాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర రెడ్డి, ఉపా ధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, మోహన్, అక్బర్, నరసింహారావు, అరుణ, రేఖ, రాధిక, పాఠశాల విద్యార్థినులు, విద్యార్థులు పాల్గొన్నారు.



### రైతులు పండించిన పంటలకు

# గిట్టుబాటు ధర కల్పించి..

## ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

### ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఉరవకొండ నుంచి కలెక్టరేట్ వరకు పాదయాత్ర



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, ఖరీఫ్, రబీ సీజన్లో సాగైనా అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్, రాష్ట్ర కమిటీ నాయకులు రాంభూపాల్ డిమాండ్ చేశారు. రైతులు సాగుచేసిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఉరవకొండ నుంచి అనంతపురం కలెక్టరేట్ కు రైతుల పాదయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ రైతులు ఖరీఫ్, రబీ సీజన్ లో పండించిన పంటలకు కనీస గిట్టుబాటు ధరలు లేక ఎన్నో అవస్థలు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం పంటల సాగుకు పెట్టుబడి వ్యయం అమాంతంగా పెరిగిపోయిందని గుర్తు చేశారు. ఉత్తరాదిలో వరి పంటకు సరైన గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రమైన నష్టాల్లో కూరుకుపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. రాయలసీమ జిల్లాల్లో మిరప సాగు అమాంతం పెరిగిపోయిందని, పంటల పెట్టుబడి మూడు రెట్లు పెరిగిందని తెలిపారు. వేరుశనగ, కంది, పప్పు శనగ, పత్తి తదితర పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆందోళన చెందుతున్నారని చెప్పారు. పంటల పెట్టుబడిని ప్రామాణికంగా తీసుకొని గిట్టుబాటు ధర ప్రకటించి, ప్రభుత్వమే రైతుల నుంచి పంటల దిగుబడులను కొనుగోలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పించి, ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. పప్పు శనగ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి క్వింటా రూ.10వేలతో కొనుగోలు చేయాలని కోరారు. ఎలాంటి షరతులు లేకుండా క్వింటాల్ పత్తి రూ.10వేలతో కొనుగోలు చేయాలన్నారు. 2024 - 25 ఖరీఫ్, రబీ లో నష్టపోయిన వంటలకు పంట నష్టపరిహారం, ఇన్సూరెన్స్ ప్రకటించాలన్నారు. నష్టపోయిన మిర్చి రైతులకు ఎకరాకు రూ.లక్ష పరిహారం ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షులు నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి, స్థానిక రైతు సంఘం నాయకులు మధుసూదన్, రంగారెడ్డి, విరూపాక్షి, సిద్ధప్ప, మురళి, రవికుమార్, వీరాంజనేయులు, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.



# బాల్య వివాహాలు, టీనేజి ప్రెగ్నెన్సీ పై అవగాహన

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలతో పిల్లల భవిష్యత్తు అంధకారమవుతుందని, నిర్దేశత వయసు తరువాతే యువతి యువకులకు పెళ్లిళ్లు చేయాలని ఆరోగ్య విద్యా మోధకులు ఎస్ ఎండి షఫీ, సిహెచ్ఓ నాగ రంగయ్య తెలిపారు. మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆమిద్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్. ఎండి షఫీ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, టీనేజీ ప్రెగ్నెన్సీస్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మాయిలకు 18 ఏళ్లు, అబ్బాయిలకు 21 ఏళ్లు నిండాకే పెళ్లిళ్లు చేయాలని, అంతకంటే తక్కువ వయసులో పెళ్లిళ్లు చేయడం వలన వారిలో అనేక శారీరక, మానసిక, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయని గుర్తు చేశారు. చదువుతో పాటు వారి భవిష్యత్తులో ఎన్నో అవరోధాలు చోటు చేసుకుంటాయని వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని సూచించారు. నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోలేరని, టీనేజ్ ప్రెగ్నెన్సీలకు కారణమవుతుందని చెప్పారు. టీనేజ్ ప్రెగ్నెన్సీ వలన తల్లి, శిశువులలో అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని గుర్తు చేశారు. మానసిక ఒత్తిడి, శారీరక అనారోగ్యంతో పాటు తొందరగా వృద్ధాప్యం మీద పడడం, తక్కువ బరువు కల పిల్లలకు జన్మనివ్వడం, నెలలు నిండని పిల్లలు పుట్టడం, పుట్టాక అనారోగ్య సమస్యలతో మృతిచెందనం లాంటివి చోటు చేసుకుంటాయని తెలిపారు. విద్యార్థులు పెళ్లికి ఎలాంటి తొందర పడకుండా చదువుపై దృష్టి సారించాలని, ఎవరైనా తల్లిదండ్రులు బలవంతపు బాల్య వివాహానికి పాల్పడితే 10 98 నంబర్ కి ఫోన్ చేయాలని సూచించారు. అనంతరం లింగ వివక్ష నిర్మూలన, గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ఎం రామ్మోహన్ పాఠశాల ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.







# సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆకట్టుకున్న "సైన్స్ కిడ్స్ ఎంపోరియం "

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయుడు తరగతి గదిని ప్రయోగశాలగా మార్చుకుంటే, విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగడానికి ఆలోచనలు మెదలవుతాయని తహసిల్దార్ షర్మిల, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, ఎంఈఓ 1 మల్లారెడ్డి, వైద్యాధికారి డాక్టర్ కార్తీక్ కుమార్ రెడ్డి, టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన బెళుగుప్పలోని సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని (సైన్స్ కిడ్స్ ఎంపోరియం 2025 ) విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ మారెన్న ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ కిడ్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసిల్దార్ షర్మిల, ఎంపీడివో లక్ష్మీనారాయణ, ఎంఈఓ 1 మల్లారెడ్డి, వైద్యాధికారి డాక్టర్ కార్తీక్ కుమార్ రెడ్డి, టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ కరస్పాండెంట్ శ్రీనివాసులు, విశ్రాంతి జిల్లా ఉపాధ్యాయుడు నాగరాజు హాజరై, కరస్పాండెంట్ మారెన్న తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి చదువుల తల్లి సరస్వతీ దేవి విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. అనంతరం వారు విద్యార్థులు తయారు చేసిన సైన్స్ నమూనాల ప్రదర్శనను రిబ్బన్ కట్ చేసే ప్రారంభించారు. విద్యార్థులు తయారుచేసిన రైన్ వాటర్ హార్వెస్టింగ్, సోలార్ సిస్టమ్, న్యూటన్ క్రేడల్ పెండులం, ఎయిర్ పొల్యూషన్, విలేజ్ అగ్రికల్చర్, అయోధ్య రామ్ మందిరం, లేయర్స్ ఆఫ్ ద అట్మాస్ఫియర్, చంద్రయాన్ 3, ఇస్రో సిటీ, హిస్టారికల్ ప్లేసెస్ ఆఫ్ ఇన్ ఏపీ, జనతా ఫ్రిడ్జ్, రైన్ అలారం, సోలార్ అగ్రికల్చర్, యాసిడ్ రైన్, సేవ్ ఎన్విరాన్మెంట్, డ్యామ్, యూనిట్స్ అఫ్ టైం, ట్రాఫిక్ లైట్స్, అబకాస్ తదితర నమూనాలను వారు పరిశీలించి విద్యార్థులను అభినందించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటప్రసాద్, హై స్కూల్ విద్యార్థులు, ప్రాథమిక పాఠశాల, సోషల్ వెల్ఫేర్ స్కూల్, శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ విద్యార్థులు (సైన్స్ కిడ్స్ ఎంపోరియం - 2025 )విద్య వైజ్ఞానిక ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు నాగభూషణ, తిప్పే స్వామి, ఉపాధ్యాయ బృందం సంధ్య, నాగవేణి, రషీదా బేగం, మమత, శిరీష, సుకన్య, ఎర్రిస్వామి, నిత్య ప్రకాష్, పెద్ద ఎత్తున విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నిక ఏదైనా గెలుపు కూటమిదే కావాలి

## గుమ్మనూరు నారాయణస్వామి



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సూచనలతో గుంతకల్లు పట్టణ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి ఆధ్వర్యంలో కుటుంబ సాధికారిక సారధుల నియామక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గుమ్మనూరు నారాయణస్వామి మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గంలో పట్టణాలలో కౌన్సిలర్, గ్రామాలలో సర్పంచ్ ఎలక్షన్లు, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎలక్షన్లు ఎన్నికలు ఏదైనా టిడిపి జెండా ఖచ్చితంగా ఎగరాల్సిందే. కేవలం 40 రోజులలో ఎమ్మెల్యేగా గుమ్మనూరు జయరాంను గెలిపించుకున్నాం. అదేవిధంగా జరగబోయే ఎన్నికలలో ప్రతి అభ్యర్థి 500 ఓట్ల పైన మెజారిటీ తో గెలుపొందే విధంగా కింద స్థాయిలో తెలుగుదేశం పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను గుర్తించి ప్రతి 30 ఓట్లకు ఒక కుటుంబ సాధికార సారధిని నియమించుకోవాలి. శుభోదయం కార్యక్రమం ద్వారా వార్డులో అనేక సమస్యలు మన దృష్టికి వచ్చాయి వాటన్నిటిని ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్తున్నాం. కేవలం 9 నెలల్లోనే సూపర్ సిక్స్ లోని మూడు పథకాలను ఇప్పటికే అమలు చేశాం. మే నెలలో అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలను అమలు చేయబోతున్నాం. గతంలో గుంతకల్లు మునిసిపాలిటీలో కేవలం 7వార్డులు మాత్రమే కౌన్సిలర్లు గెలిచారు. ఈసారి 37వార్డులను కైవసం చేసుకుని ఎమ్మెల్యే కు కానుకగా ఇచ్చే దిశగా పనిచేయాలి. వార్డు కౌన్సిలర్లు, ఇన్చార్జిలు, గ్రామ నాయకులు ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా ప్రభుత్వం చేపడుతున్న మంచి కార్యక్రమాలను ప్రజల్లో తీసుకువెళ్లడానికి ఈ కుటుంబ సాధికార సారథులు ముఖ్య పాత్ర పోషించాలి. కుటుంబ సాధికార సారథులను నియమించే కార్యక్రమాన్ని గ్రామ పట్టణ నాయకులు బాధ్యతగా తీసుకుని త్వరగా పనులు పూర్తి చేయాలని కోరుతున్నాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కేసీ హరి, తలారి మస్తానప్ప, యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, అంజి గుమ్మనూరు వెంకటేష్, మాజీ సింగల్ విండో మల్లికార్జున, జడ్పిటిసి కదిరప్ప కౌన్సిలర్లు వార్డు ఇన్చార్జులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి పరీక్షలకు విశేష స్పందన : అధ్యక్షులు వేలూరి మరియప్ప



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్లులోని శ్రీ చిక్కనేశ్వర స్వామి ఫంక్షన్ హాల్ నందు కనేకల్ లైన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శుక్రవారం ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు శంకర కంటి ఆసుపత్రి బెంగళూరు వైద్యుల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. దీనికి విశేష స్పందన లభించిందని కనేకల్ లైన్స్ క్లబ్ అసోసియేషన్ అధ్యక్షులు వేలూరు మరియప్ప అన్నారు. దీనిలో భాగంగా ఉచిత కంటి వైద్య శిబిరానికి కనేకల్ మండలం చుట్టుపక్కల ఉన్న ప్రజలు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సుమారు 116మందికి కంటి పరీక్ష చేయగా వారిలో49 మంది కి కంటి ఆపరేషన్ చేయాల్సి ఉండగా వారందరినీ బస్సులో బెంగళూరులోని శంకర్ నేత్ర హాస్పిటల్ నందు కంటి ఆపరేషన్ చేసిన తర్వాత తిరిగి కనేకల్ నందు వదులుతారని లైన్స్ క్లబ్ అధ్యక్షులు వేలూరు మరియప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కమిటీ ఉపాధ్యక్షులు హనుమాపురం జయరాం చౌదరి, కందూరి చంద్రశేఖర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి చాంద్ భాషా, కోశాధికారి కవిట్ మాబు, సభ్యులు ఆనంద రాజులు, శరమన గౌడ, ఆది, గోపాల్, అశోక్ గౌడు, జావేద్, బిటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## గిరిజనుల పట్ల పల్లె సింధూర రెడ్డి

# తీరు మారాలి..

**గిరిజనుల ఓట్లతో గెలిచి..**
**హేళనగా మాట్లాడటం బాధాకరం..**

**జీవీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు శివశంకర్ నాయక్**




**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అసెంబ్లీ సమావేశంలో పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడిన మాటలు గిరిజనులకు తీవ్ర మనోవేదన గురి చేశాయని జీవీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు శివశంకర్ నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే ఎక్కడో మారుమూల ప్రాంతాల్లో తినడానికి అన్నం లేక.. కట్టుకోవడానికి గుడ్డల్లేక.. గ్రామానికి దూరంగా నివాసం సాగిస్తున్న గిరిజనులకు తీవ్ర అన్యాయం జరిగే విషయం బోయలను గిరిజన జాబితాలో చేర్చడమన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో అత్యధిక గిరిజనులున్నారని, వారి ఓట్లతో గెలిచి.. అదే గిరిజనుల గొంతునొక్కి చంపడానికి ప్రయత్నించడం చాలా బాధాకరమైన విషయమన్నారు. మైదాన ప్రాంతంలో వాల్మీకి/బోయలు ఎమ్మెల్యేలు, ఎంపీలు, జడ్పీ చైర్మన్, ఎమ్మెల్సీలు ఉన్నారు కానీ, గిరిజనులకు మాత్రం ఏ ఒక్కరు ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ లేరన్నారు. ఆ విషయం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి తెలిసో, తెలియకో అసెంబ్లీలో గిరిజనుల కంటే అత్యంత అన్ని విధాలుగా బాగా ఉన్న వాల్మీకి/బోయలను గిరిజన జాబితాలో చేర్చమని చెప్పడం వెనుక అంతర్యమేమిటో అర్థం కావడం లేదన్నారు. నియోజకవర్గంలో చాలా గిరిజన గ్రామాలకు రోడ్లు లేవు.. తాగడానికి నీళ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతుంటే వాటి గురించి స్పందించలేని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.. గిరిజన జాబితాలో ఇతర కులాలను చేర్చాలని ప్రతిపాదించడం హేయమైన చర్య అన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తమ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో తీవ్ర పోరాటాలు కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

**తాడిమర్రి మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన తాడిమర్రిలోని బాలాజీ థియేటర్ సమీపంలో శుక్రవారం సాయంకాలం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆత్మకూరు గ్రామానికి చెందిన రాగే రామాంజనేయులు అలియాస్ గజలప్ప అనే వ్యక్తికి గాయాలయ్యాయి. ఆత్మకూరు గ్రామం నుంచి తాడిమర్రి మీదుగా వెళుతున్న రామాంజనేయులు సినిమా థియేటర్ సమీరం రాగానే బాటసారి ని తప్పించబోయి తను వెళ్తున్న బైక్ బ్రేక్ వేయడంతో అదుపుతప్పి కిందపడ్డాడు దీంతో ముక్కులో నుంచి రక్తస్రావం కావడంతో అపస్మానిక స్థితి చేరుకున్నాడు. ఇది గమనించిన బాటసారులు వెంటనే ప్రాథమిక చికిత్స అందించి 108కి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న కుమారుడు ఆత్మకురు గ్రామం నుంచి సంఘటనా స్థలం చేరుకొన్నాడు.

# బీసీ నేతపై అగ్రవర్ణాల దౌర్జన్యం

**రాజకీయంగా బీసీలను అణగదొక్కే కుట్రలు**

**కబ్జాలు చేస్తే.. రెవెన్యూ ఊరుకుంటుందా !**

**నిందలేస్తే.. నిజాలు కావు.. నిరూపించాలి**

**ఎంపీపీ ఆదినారాయణకు మద్దతుగా నిలుస్తాం**

**కుల సంఘాల పవరేంటో చూపిస్తాం**

**మీడియాతో దాసగానిపల్లి కుళ్లాయప్ప**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు పూర్తయినా నేటికీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను అగ్రవర్ణాలు ఇంకా అణగదొక్కుతూనే ఉన్నారని, రాజకీయంగా ఓ బీసీ నేత ఎదుగుతుంటే ఓర్వలేని ఇద్దరు అగ్రవర్ణాలు దౌర్జన్యం చేస్తూ కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారని ఎస్సీ జనసంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసగానిపల్లి కుళ్లాయప్ప వాపోయారు. శుక్రవారం తన వ్యక్తిగత కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 9 నెలలవుతోందని, అయితే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగడం లేదన్నారు. సరైన స్వేచ్ఛ కూడా లేదన్నారు. ధర్మవరం నియోజకవర్గం ముదిగుబ్బ మండల ఎంపీపీ ఆదినారాయణ యాదవ్‌పై రెండు, మూడు నెలలుగా రాజకీయ అరాచక శక్తులు ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నారు. ధర్మవరం నియోజకవర్గంలోనే ముదిగుబ్బ మండలం పెద్దదని, 90 గ్రామాలున్నాయన్నారు. అలాంటి మండలానికి బీసీ అయిన ఆదినారాయణ యాదవ్ ఎంపీపీగా వ్యవహరిస్తూ.. ప్రజా సమస్యలపై మాట్లాడే వ్యక్తి అన్నారు. అలాంటి వ్యక్తి గిరిజన భూములు లాక్కున్నారని, కబ్జాలు చేశాడంటూ కొంత మంది ఆయనపై దాడి చేయడమే కాకుండా.. వారంతకు వారే చొక్కాలు చించుకుని తిరిగి కేసులు పెట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. కేవలం కదిరి పట్టణానికి చెందిన విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి కలిసి రాజకీయంగా, ఆర్థికంగా ఆదినారాయణ యాదవ్ ఎదుగుదల చూసి ఓర్వలేక కుట్ర రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. అసైన్డ్ భూమి కబ్జా చేసి ఉంటే.. రెవెన్యూ అధికారులు ఏం చేస్తున్నట్లు ? అసలు వారు ఊరుకుంటారా.. ప్రభుత్వ భూముల్కైతే తిరిగి స్వాధీనం చేసుకుంటారన్నారు. ఒకవేళ వారిద్దరి భూముల్కైతే కోర్టు ఆశ్రయించి.. చట్టపరంగా చర్యలు తీసుకోవచ్చన్నారు. అలా చేయకుండా కొంత మందిని పురమాయించి దాడులకు తెగబడుతారా.. బీసీలు రాజకీయంగా ఎదగకూడదా ! అని ప్రశ్నించారు. నిందలు వేస్తే నిజాలు కావు.. నిరూపించాలన్నారు. ఇలాంటి నీచ రాజకీయాలు చేయడం సరికాదన్నారు. ఆదినారాయణ యాదవ్‌పై చేస్తున్న దాడులు, కుట్రలు, కుతంత్రాలు ఆపకపోతే ఖచ్చితంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ జేఏసీ, ఎస్సీ జనసంఘం తరపున ఉద్యమించి మీ అవినీతి అక్రమాలు బయటపెడుతామని హెచ్చరించారు.

# "బాధ్యత"గా పని చేస్తా

**ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, అది స్థానానికి కృతజ్ఞతలు**

**9 నెలల్లో నే కూటమి ప్రభుత్వానికి తీవ్ర వ్యతిరేకత**

**జనసేన పార్టీ ప్రశ్నించడం మానేసింది..**

**వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాసరెడ్డి**



**కదిరి, మేజర్ న్యూస్ :** వైసీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తనను రాష్ట్ర కార్యదర్శిగా నియమించారని.. జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పదవికి "బాధ్యత"గా పనిచేస్తానని వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాసరెడ్డి పేర్కొ న్నారు. శుక్రవారం పట్టణంలోని వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. తనను రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ,మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి, రాజంపేట పార్లమెం టు సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. వైఎస్ఆర్సిపి పార్టీలో సుదీర్ఘకాలం సేవ చేశానని, తన సేవలను గుర్తించి పార్టీ అభివృద్ధికి మరింతగా కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి తాను రుణపడి ఉంటానని, అలాగే మళ్లీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కావడానికి కృషి చేయడంతో పాటు పార్టీ అధికారంలోకి రావడానికి మరింతగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఇచ్చిన హామీలన్నీ అమలు చేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 9 నెలల నుండి వారి పాలన అర్థం కాని పాలనగా మారిందని విమర్శించారు. ప్రశ్నించడానికి జనసేన పార్టీ అని చెప్పిన పవన్ కళ్యాణ్ కూటమిలో కలిసి పోయి ప్రతిపక్షాన్ని ప్రశ్నిస్తున్నారని విమర్శించారు.అలాగే వైసిపి కి ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా, అసెంబ్లీలో ప్రతిపక్షాన్ని గొంతునొక్కారని, వారి చేసిన తప్పులు కప్పిపుచ్చుకునేందుకే నంటూ విమర్శించారు. గత ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలలైనా హామీల అమలు చేయలేదని విమర్శించారు. రెండు దపాలు బడ్జెట్ను ప్రవేశపెట్టారని అయినా కూడా హామీలు అమలు చేయకపోవడం విడ్డూరంగా ఉందని ప్రశ్నించారు. 14 ఏళ్ల సీఎం గా పనిచేసిన అనుభవం ఉందని ఈసారైనా మాట నిలుపుకుంటారని ప్రజలు మీకు అధికారం ఇస్తే మళ్లీ ప్రజలను మోసం చేశారని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లో మళ్ళీ అభద్రత భావం నెలకొందని విమర్శించారు. అధికారంలోకి వచ్చాక ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చారని, తొమ్మిది నెలలైనా ఒక ఉద్యోగం ఇవ్వలేదన్నారు. అదే జగన్మోహన్ రెడ్డి సచివాలయ, వాలంటరీ వ్యవస్థ ద్వారా 8 నెలలోనే నాలుగు లక్షల పైగా ఉద్యోగాలు ఇచ్చారని తెలిపారు. నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాలంటీర్ వ్యవస్థను రద్దు చేయడంతో పాటు, సచివాలయ ఉద్యోగులను అభద్రతాభావం లోకి నెట్టేసి, సచివాలయ వ్యవస్థలు కోత విధిస్తున్నారని ఆరోపించారు. అలాగే రైతు భరోసా ఇప్పుడు ఇస్తారు చెప్పాలని డిమాండ్ చేశారు. కరువు చంద్రబాబు కవల పిల్లలని మళ్లీ రాష్ట్రంలో కరువు ను చంద్రబాబు తీసుకొచ్చారంటూ విమర్శించారు. రాష్ట్రంలోని మహిళలకు ఉచిత బస్సు హామీ ఇచ్చారని, శాసనమండలిలో మంత్రి మాట్లాడుతూ ఉచిత బస్సును కేవలం జిల్లాకు మాత్రమే పరిమితం చేస్తామని చెప్పారని దీనిని ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. పక్కనున్న తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా పర్యటించే అవకాశం కల్పించాలని రాష్ట్రంలో కూడా అలాగే ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించాలన్నారు. తల్లికి వందనం పేరుతో ప్రతి ఒక్క విద్యార్థికి ఏడాదికి 15000 ఇస్తామని హామీ ఇచ్చారని, ఇప్పటికే ఒక సంవత్సరం ఆ హామీని ఎగ్గొట్టారని, నేను రాష్ట్రంలో 80 లక్షల మంది పిల్లలు చదువుకుంటున్నారు. వారందరికీ పథకాన్ని అమలు చేయాలని, కానీ బడ్జెట్లో మాత్రం తక్కువ కేటాయించారని విమర్శించారు. ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం కూడా అర కొరగాని అమలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రతి ఒక్క హామీని కూటమి ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. వచ్చే రానున్న ఎన్నికల్లో మళ్ళీ జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవడానికి ప్రజలు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. ప్రతిపక్షం పై ఆరోపణలు మాని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.